



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ కృష్ణకాంత్

జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన

మహోన్నత వ్యక్తి వాల్మీకి

- కలెక్టర్ డాక్టర్ సృజన - ఘనంగా వాల్మీకి జయంత్యుత్సవాలు


వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చరల్

రామాయణాన్ని మహా అద్భుత కావ్యంగా మలిచి జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహోన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి అని కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు. శనివారం మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ధర్నా చౌక్‌లో ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వాల్మీకి మహర్షి రామాయణంలో దాదాపు 24 వేల శ్లోకాలు రాశారని తెలిపారు. మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం పండగలాగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ సుభాష్ చంద్రబోస్, కార్పొరేటర్ శ్వేతా రెడ్డి, బీసీ వెల్ఫేర్ జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కల మిట్ట శ్రీనివాసులు, ఐక్య వాల్మీకి పోరాట కమిటీ ప్రధాన కార్యదర్శి బుర్ర ఈశ్వరయ్య, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వాల్మీకిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

- ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్

వాల్మీకి మహర్షిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ తెలిపారు. నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రాష్ట్రస్థాయి వాల్మీకి మహర్షి జయంత్యుత్సవానికి ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కర్నూలు మేయర్ బివై.రామయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సుభాష్ చంద్రబోస్, కార్పొరేటర్ శ్వేతా రెడ్డి, ఎల్లమ్మ బోర్డు ట్రస్ట్ ఛైర్మన్ బేతం కృష్ణ, ఆరెకటిక కార్పొరేషన్ డైరెక్టర్ గౌతం, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ రమేష్ హాజరయ్యారు. ఎంపీ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ...ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా కానుకలు అందిస్తున్నారని తెలిపారు. వైసిపి హయాంలో వాల్మీకులకు పెద్దపీట వేసి ఎన్నో పదవులు, పథకాలను ఇచ్చినట్లు తెలిపారు. కర్నూలు మేయర్ బివై.రామయ్య మాట్లాడుతూ... వాల్మీకులను ఎస్టీలుగా చేసేందుకు కృషి చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం జగన్మోహన్‌రెడ్డి అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి కూడా పంపించినట్లు తెలిపారు. గతంలో వాల్మీకులు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని తన దృష్టికి తీసుకొచ్చారని, ఈ విషయాన్ని ఇటీవల ఎమ్మిగనూరు పర్యటనలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ముఖ్యమంత్రి స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారని, త్వరలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు భూమి పూజ చేస్తామని తెలిపారు. ధర్నా చౌక్‌లో ఎత్తయిన వాల్మీకి మహర్షి కాంస్య విగ్రహాన్ని కూడా త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటలక్ష్మమ్మ, వైసిపి వైద్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఆదిమూలపు సతీష్, బీసీ వెల్ఫేర్ జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు, వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి జనరల్ సెక్రటరీ గిడ్డయ్య, వైసిపి జిల్లా మహిళ అధ్యక్షులు కప్పట్రాళ్ల బొజ్జమ్మ, వైసిపి రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.మద్దయ్య, మైనారిటీ సంక్షేమ నాయకులు షేక్ యూనిస్ బాష, బీసీ నాయకులు బత్తుల కాంత్, ధనుంజయ చారి, కప్పట్రాళ్ల రామచంద్ర నాయుడు పాల్గొన్నారు.


వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీ, మేయర్, నాయకులు

కేసుల పురోగతిపై శ్రద్ధ

- పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీసులు సమన్వయంతో కృషి చేయాలి
- దర్యాప్తులు వేగవంతం చేయాలి
- ఎపిజిడిపి, ఎస్పీ
- 6 జిల్లాల పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో ఎస్పీ సమావేశం

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

కేసుల పురోగతిపై శ్రద్ధ కనబరచాలని, పెండింగ్ కేసులు తగ్గించేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీసు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎపి గవర్నమెంట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ జల్లా సుదర్శన్ రెడ్డి, ఎస్పీ జి.కృష్ణకాంత్ తెలిపారు. శనివారం కర్నూలు నగరంలోని గౌరీగోపాల్ హాస్పిటల్ దగ్గర ఉన్న సస్యా ఫ్రైడ్ ఫంక్షన్ హాలులో కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల పబ్లి ప్రాసిక్యూటర్లతో ఎస్పీ కృష్ణకాంత్ సమీక్ష నిర్వహించారు. జిలాల్లో పోలీసు స్టేషన్లలో నమోదైన అన్ని రకాల కేసుల్లో దర్యాప్తు మొదలు పెట్టినప్పటి నుంచి ఆ కేసులు పూర్తయ్యే వరకు కోర్టుల్లో వచ్చే పలు సమస్యలపై చర్చించారు. పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కోర్టు ట్రయల్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెళకువలను దర్యాప్తు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎపి గవర్నమెంట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ జల్లా సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఎప్పుడైనా పోలీసులకు సహకరిస్తారని తెలిపారు. పోలీసులు వారి సేవలను వినియోగించుకోవచ్చని చెప్పారు. పోలీసులు దర్యాప్తులు బాగా చేయాలని సూచించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కోర్టుల్లో బాగా పని చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులు నిరంతరం పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని పరిశీలించాలని తెలిపారు. కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నిబద్ధత, సమన్వయంతో పని చేసి శిక్షల శాతం పెంచే విధంగా శ్రమించాలన్నారు. న్యాయ వ్యవస్థ, పోలీసు శాఖ సమన్వయంతోనే బాధితులకు సత్వర న్యాయం చేకూరుతుందని, తద్వారానే ప్రజలకు ఇరువ్యవస్థలపై నమ్మకం కలుగుతుందని తెలిపారు. అనంతరం ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడారు. శిక్షల శాతం పెరిగినప్పుడే నేరాలు తగ్గుముఖం పడతాయని తెలిపారు. జిల్లాలో నమోదైన కేసుల్లో దర్యాప్తులు, చార్జీషీట్లు ఫైల్ చేసేటప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు, నిందితులకు సంబంధించిన వారెంట్లు, సమన్లను అమలు చేయడం, కోర్టులో సీడీ ఫైల్స్ దాఖలు చేయడం, కోర్టు వాయిదాలకు సరైన సమయంలో సాక్ష్యులను కోర్టులో హాజరపరచడం, సాక్ష్యులకు ముందే బ్రీఫింగ్ చేయడం తదితర విషయాలపై కచ్చితంగా పోలీసులు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ ప్రాసిక్యూటర్లతో సలహాలు తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మహిళలు, పిల్లలపై జరుగుతున్న నేరాలపై ముఖ్యమైన కేసుల ట్రయల్ సమయంలో ఆయా కోర్టు పరిధిలోని పబ్లిక్ ప్రాసిక్యూటర్లను సంప్రదించి ఛార్జీషీట్లు, నిందితులకు సంబంధించి న వారెంట్లు, సమన్లు సత్వరమే అందించే విధంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు. పోలీసులు బాధితుల నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తీవ్రమైన కేసుల్లో నిందితులకు శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకుంటేనే బాధితులకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. కోర్ట్ ట్రయల్ ప్రతి దశలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీసులు సమన్వయంతో స్పీడ్ ట్రయల్ మానిటరింగ్ చేస్తూ కేసుల్లో శిక్షలు పడే శాతాన్ని పెంచాలన్నారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి.సర్కార్, కర్నూలు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ అజకల్, కడప జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఖదిరున్నీస్సా, అనంతపురం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ రామనాయక్, లీగల్ అడ్వయిజర్ మల్లికార్జున రావు, కర్నూలు పట్టణ డీఎస్పీ విజయ శేఖర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కోర్టు మానిటరింగ్ సిఐ రామయ్య నాయుడు, డిసిఆర్‌బి సిఐ గుణశేఖర్ బాబు, కర్నూలు టూ టౌన్ సిఐ శ్రీనివాసులు, కర్నూలు త్రీ టౌన్ సిఐ మురళీధర్ రెడ్డి, కర్నూలు 1వ పట్టణ సిఐ నాగశేఖర్ పాల్గొన్నారు.

అసమానతల్లేని అభివృద్ధి కోసం..

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

అసమానతల్లేని అభివృద్ధి కోసం సిపిఎం ప్రణాళికను విడుదల చేసింది. ఆ ప్రణాళికను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రజా రక్షణ భేరి పేరుతో రాష్ట్రవ్యాప్తంగా మూడు ప్రాంతాల నుంచి బస్సు యాత్రలు నిర్వహించనున్నారు. అందులో రాయలసీమ ప్రాంతానికి సంబంధించిన బస్సు యాత్ర ఈనెల 30న ఆదోనిలో ప్రారంభం కానుంది. ఉదయం ఆదోనిలో బహిరంగ సభ నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం కర్నూలులో బహిరంగ సభ జరగనుంది. 31న బస్సు యాత్ర ఆత్మకూరు మీదుగా నంద్యాలకు చేరనుంది. బస్సు యాత్ర జయప్రదం కోసం సిపిఎం నాయకులు జిల్లావ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిపిఎం తన ప్రత్యామ్నాయ ప్రణాళికలో రూ.400కే గ్యాస్ కనెక్షన్ ఇవ్వాలని, రూ.60కే పెట్రోల్, డీజిల్ ఇవ్వాలని, పెన్షన్లు రూ.5 వేలు ఇవ్వాలని, మెగా డీఎస్సీ విడుదల చేసి 4 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, మధ్య తరహా పరిశ్రమలకు, యాజమాన్యాలకు ప్రభుత్వాలు రాయితీలు ఇవ్వాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, పెండింగ్ ఉన్న సాగునీటి ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలని, స్వామినాథన్ సిఫారసులు అమలు చేసి రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, రసాయనిక ఎరువుల ధరలు అదుపు చేయాలని, చదువుకున్న నిరుద్యోగులకు రూ.5 వేల నిరుద్యోగ భృతి ఇవ్వాలని ప్రణాళికలో పేర్కొన్నారు. వ్యవసాయ కార్మికులకు 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని, పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని, భూమిలేని నిరుపేదలకు రెండున్నర ఎకరాల భూమి ఇవ్వాలని, కౌలు రైతులకు కౌలు రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని, రచయితలపై, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, లౌకికతత్వాన్ని కాపాడాలని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి నిధులు కేటాయించాలని ప్రణాళికలో పేర్కొన్నారు.



కర్రల కరాళ నృత్యం...

దేవరగట్టు బన్ని ఉత్సవంలో పోలీసు వ్యూహాలు, ఎత్తుగడలు ఫలించలేదు. గట్టుపై భక్తులు పట్టు వదల్లేదని మరోసారి రుజువైంది. నిఘా నేత్రాలు ఉన్నప్పటికీ కర్రలు నాట్యమాడాయి. జైత్ర యాత్రలో పాల్గొన్న 105 మంది భక్తులకు, రింగ్ కర్రలు, అగ్ని దివిటీల ఆవిరి తగిలి గాయాలయ్యాయి. 11 మంది పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం ఆలూరు, ఆదోని ప్రభుత్వాస్పత్రులకు తరలించారు. చెట్టు కొమ్మ విరిగి ఆస్పరికి చెందిన గణేష్ (17) మృతి చెందారు. తొక్కిసలాటలో ఊపిరాడక మరో ఇద్దరు మృతి చెందారు.

ప్రయివేటు దారి దోపిడీ...

పండగ సీజన్ వచ్చిందంటే ప్రయివేట్ ఆపరేటర్లు వసూళ్ల పండగ చేసుకుంటున్నారు. దసరా సందర్భంగా ఇష్టానుసారంగా బస్సుల చార్జీలను పెంచేసి ప్రయాణికులను నిలువు దోపిడీ చేసేశాయి. రద్దీకి అనుగుణంగా చార్జీలను బాదేశారు. దసరా సెలువులు రావడంతో ప్రయివేట్ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు పర్సు ఖాళీ కాక తప్ప లేదు.

అవీ..ఇవీ..అన్నీ..

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లావ్యాప్తంగా పోలీసు అమర వీరులకు నివాళులర్పించారు. వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కడప ఉక్కు పరిశ్రమ సాధన కోసం నవంబర్ 8న విద్యాసంస్థల బంద్‌కు సంబంధించిన గోడ పత్రికలను విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ఆవిష్కరించారు. జిల్లా వ్యాప్తంగా దసరా వేడుకలు నిర్వహించారు. దుర్గ మాత విగ్రహాలను నిమజ్జనం చేశారు.

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి : డిఇఒ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

బడిఈడు పిల్లలంతా తప్పనిసరిగా బడిలో చేరాలని డిఇఒ వి.రంగారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ హైస్కూల్ నెహ్రూ మెమోరియల్ స్కూల్‌లో విద్యార్థి తల్లిదండ్రులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 8, 9వ తరగతి విద్యార్థులు మొత్తం మండలంలో 98 మందిని గుర్తించామన్నారు. 19 మంది విద్యార్థులకు వివిధ పాఠశాలల్లో అడ్మిషన్ ఇప్పించామని తెలిపారు. గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో సర్వే ప్రకారం వాలంటీర్లు సర్వే చేసిన బడి బయట ఉన్న పిల్లలందరినీ బడిలో చేర్చాలని అన్నారు. డ్రాపౌట్లు ఉన్నట్లుగా సర్వే ద్వారా గుర్తించినట్లు తెలిపారు. వారందరినీ వారి సమీప స్కూల్‌లో చేర్పించి అన్ని రకాల వసతులను కల్పిస్తామన్నారు. ఎంఇఒ శ్రీనివాసులు, సిఆర్‌పిలు ఉసేనప్ప, మల్లికార్జున పాల్గొన్నారు.


విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడుతున్న డిఇఒ

కోసిగిలో చిరుతపులి పిల్ల కలకలం

ప్రజాశక్తి - కోసిగి

కొండల్లో దొరికిన చిరుతపులి పిల్లకు కోసిగికి చెందిన ఓ రైతు తన ఇంట్లో రెండు రోజుల పాటు పాలు పోసి పెంచడం మండలంలో కలకలం రేపింది. నాలుగు రోజులుగా చిరుతపులి పిల్ల రైతుకు దొరికిన విషయం సోషల్ మీడియాలో హల్‌చల్ అయింది. ఇప్పటికే అటవీశాఖ అధికారులు సైతం ఆరా తీసినట్లు సమాచారం. కోసిగికి కిలోమీటర్ దూరంలో ఉన్న బసవన్న కొండ సమీపంలో గల రైతులు పొలంలో వేసిన కంది పంటకు కాపలాగా ఉన్నారు. కొండ పక్క నుంచి అరుపులు వినిపిస్తూ ఉండడంతో ఆ రైతు వెళ్లి చూశారు. కొండ బొరియలో ఒక చిరుతపులి కూన పిల్ల అరుస్తున్నట్లు కనిపించింది. రైతు ఇతరుల సహాయంతో పిల్లను బయటికి తీసి, మొదట పిల్లి పిల్లగా భావించారు. తర్వాత పులి పిల్లగా నిర్ధారించుకున్నట్లు తెలిసింది. తల్లి లేని పిల్లను విడిచి పెట్టలేక రెండురోజుల పాటు పులి పిల్లకు పాలు పోసి పెంచారు. తర్వాత ఇరుగుపొరుగు వారు సూచన మేరకు దొరికిన కొండలోనే పిల్లను వదిలేసినట్లు తెలిసింది. పిల్ల కోసం చిరుత పులి పరిసర ప్రాంతాల్లోనే ఎక్కువగా తిరిగినట్లు పలువురు రైతులు తెలుపుతున్నారు. కోసిగి పరిసర ప్రాంతాల్లో చిరుతపులుల సంతతి, సంఖ్య బాగా పెరుగుతోందని పలువురు చర్చించుకుంటున్నారు. ఇటీవల కోసిగి ప్రాంతంలో తిరిగే చిరుతపులుల జాడను కనుగొనేందుకు అటవీ శాఖ అధికారులు కోసిగి కొండల్లో కెమెరాలు అమర్చిన విషయం తెలిసిందే.



'శంకరాస్'లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్ : శ్రీ శంకరాస్ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు కళాశాల డైరెక్టర్ డాక్టర్ హరికిషన్ ఆధ్వర్యంలో ఘనంగా శనివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ బి.తిమ్మయ్య హాజరై మాట్లాడారు. విద్యార్థులు మంచి చదువులు చదువుకుని ఉన్నతమైన ఆశయాలు కలిగి ఉండాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు మాట్లాడుతూ కళాశాల నుంచి విద్యార్థులకు కావలసిన వసతులు, వారి లక్ష్యసాధన కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని కోరారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

విద్యుత్ మీటర్ రీడర్స్

చలో విజయవాడ బైక్ ర్యాలీ భగ్నం

- నాయకులు, కార్మికులను అడ్డుకున్న పోలీసులు
- బలవంతంగా 4వ పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలింపు
- బైక్ ర్యాలీని అడ్డుకోవడం అప్రజాస్వామికం : సిఐటియు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

పీస్ రేటు విధానాన్ని రద్దు చేసి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం కర్నూలు జిల్లా మీటర్ రీడర్స్ వర్కర్స్ యూనియన్ చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేశారు. కర్నూలు జిల్లాలో ఉన్న 3800 మంది మీటర్ రీడర్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పీస్ రేట్ విధానాన్ని రద్దు చేసి కనీస వేతన అమలు చేయాలని, గతంలో పని దినాల తగ్గింపును ఉపసంహరించుకోవాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎపి విద్యుత్ మీటర్ రీడర్స్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కార్మిక కర్షక భవన్ నుంచి చలో విజయవాడకు బైక్ ర్యాలీని జిల్లా కార్యదర్శి రాజు అధ్యక్షతన చేపట్టారు. ఈ ర్యాలీని సిఐటియు న్యూ సిటీ నగర కార్యదర్శి సిహెచ్ సాయి బాబా జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ విద్యుత్ భవన్ ఎస్సీ కార్యాలయం వద్దకు చేరుకుని ఆందోళన నిర్వహించారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిఇ టెక్నికల్ ఆఫీసర్ ఓబులేసుకు అందజేశారు. అనంతరం విజయవాడకు బైకు ర్యాలీకి సిద్ధమవుతున్న తరుణంలో నాలుగో పట్టణ పోలీసులు విజయవాడకు అనుమతి లేదంటూ బైక్ ర్యాలీని అడ్డుకున్నారు. పోలీసులకు నాయకులకు వాదోపవాదనల అనంతరం పోలీసులు సిఐటియు నాయకులను, మీటర్ రీడర్స్ కార్మికులను బలవంతంగా అరెస్టు చేసి 4వ పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం అందరికీ నోటీసులు అందజేసి నాయకులను విడుదల చేశారు. అంతకుముందు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ సాయిబాబా, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధర్మవరం రాఘవేంద్రలు మాట్లాడారు. ఛలో విజయవాడ బైక్ ర్యాలీని అడ్డుకోవడం అప్రజాస్వామ్యమని, పోలీసుల తీరును తీవ్రంగా ఖండించారు. విద్యుత్ మీటర్ రీడర్స్ చేస్తున్న న్యాయమైన ఆందోళన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డగించడం న్యాయం కాదన్నారు. మీటర్ రీడర్స్ అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, గతంలో ఉన్న పని దినాలను తగ్గించి కేవలం వారం రోజుల లోపు రీడింగ్ పూర్తి చేయాలని అధికారులు ఆదేశించడం భారం పెరిగి అనేకమంది ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. పీస్ రేటు విధానం వల్ల చేసిన పనికి కూడా సరైన వేతనాలు ఇవ్వకుండా అధికారులు, కాంట్రాక్టర్లు ఇబ్బందుల గురి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే మీటర్ రీడర్ సమస్యలు పరిష్కరించాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టి రానున్న కాలంలో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ మీటర్ రీడర్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.రాజు, పి.రాజు, జిల్లా కోశాధికారి హమిద్, సభ్యులు హుస్సేన్ భాష, రాజు, రాముడు, నాగేంద్ర, కోటి, లతీఫ్, హెచ్ రాజు, రాముడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు సలాంఅల్లా మద్దతు తెలియజేశారు.



నిరసన చేపడుతున్న నాయకులు, మీటర్ రీడర్స్

అక్రమ అరెస్టులను ఖండించిన సిఐటియు

విద్యుత్ మీటర్ రీడర్స్ అక్రమ అరెస్టును సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు తీవ్రంగా ఖండించారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, పీస్ రేటు విధానం రద్దు చేయాలని ఆందోళన చేస్తున్న మీటర్ రీడర్స్ పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు సరైనది కాదన్నారు. మీటర్ రీడర్స్ న్యాయమైన ఆందోళనకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని తెలిపారు.

టిడిపిలో అన్నీ స్కామ్‌లే.. : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్ : టిడిపి హయాంలో అన్ని స్కాములేనని, వైసిపి పాలనలో అన్ని స్కీములేనని కర్నూలు ఎమ్మెల్యే ఎంఏ హఫీజ్ ఖాన్ అన్నారు. శనివారం ప్రొద్దుటూరులో జరిగిన వైసిపి సామాజిక బస్సుయాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని సామాజిక తరగతులకు న్యాయం చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. 40 ఏళ్ల టిడిపి పాలన ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. తాము చేస్తున్న బస్సుయాత్ర భవిష్యత్తు తరాలకు భరోసా అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోతో ఇంత పెద్ద బహిరంగ సభను నిర్వహించగలిగే సత్తా కేవలం వైసిపికి మాత్రమే ఉందన్నారు. ఈ ధైర్యం టిడిపికి ఉందా అని ప్రశ్నించారు. ఇది వైసీపీ పాలనపట్ల ప్రజలకు ఉన్న నమ్మకం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం అంజాద్ భాష, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, కర్నూలు మాజీ ఎంపీ బుట్టా రేణుక, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్

బిజెపికి అనుకూలంగా జగన్ ప్రభుత్వం : సిపిఎం

- 30న ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరిస్తున్న కేంద్రంలోని బిజెపికి జగన్ ప్రభుత్వం అనుకూలంగా మారిందని సిపిఎం నాయకులు విమర్శించారు. అసమానతలు లేని రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర కర్నూలుకు వస్తున్న సందర్భంగా ఈ నెల 30వ తేదీ సాయంత్రం పాత బస్టాండ్‌లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ పాత బస్టాండ్, బట్టలబజారు, షరాఫ్ బజార్ ప్రాంతాల్లో సిపిఎం నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మాజీ కార్పొరేటర్ ఇరిగినేని పుల్లారెడ్డి, ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం.రాజశేఖర్ మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఒకవైపు ప్రజల పైన పన్నుల భారం వేస్తూ మరోవైపు అదాని, అంబానీలకు లక్షల కోట్ల బ్యాంకు రుణాలను రద్దు చేస్తుందని విమర్శించారు. జగన్ ప్రభుత్వం బిజెపి విధానాలను ఆమోదిస్తూ ఇంటి, చెత్త పన్నులు పెంచడంతోపాటు ప్రభుత్వ రంగం ప్రైవేటీకరణకు అనుకూలంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. అసమానతలు లేని రాష్ట్రాభివృద్ధికి పోరాడుతున్న సిపిఎం విధానాలను బలపరచాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎం.నాగరాజు, ఎస్.అబ్దుల్ దేశాయ్, ఎస్ఆర్. గౌడు, సివి.వర్మ, ఎన్.మద్దిలేటి, కె.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. **బుధవార పేట 15వ వార్డులో.. :** సిపిఎం నగర కమిటీ సభ్యులు ఆర్.కృష్ణ అధ్యక్షతన బుధవార్ పేట 15వ వార్డులో సిపిఎం ప్రజారక్షణభేరి యాత్ర ప్రచారం కార్యక్రమం చేపట్టారు. సిపిఎం నగర కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కె.రామకృష్ణ, నాయకులు ఆర్.చంద్ర మాట్లాడారు. నగర నాయకులు ఎం.రాజు, ఎన్.రాజు, శరత్, బి వినయ్, బి మద్దిలేటి, అశోక్, చంద్ర, అంజి పాల్గొన్నారు. **24వ వార్డులో :** సిపిఎం నాయకులు సి. శ్రీనివాసులు అధ్యక్షతన 24వ వార్డులక్ష్మి నగర్, పాలకొట్టాలు, మద్దూర్ నగర్ కాలనీలలో ప్రజా రక్షణ భేరీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.నరసింహులు, సిహె.చ్.సాయిబాబా, నగర నాయకులు సి.శేషాద్రి, మోటర్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. నాయకులు సి.చందు, రాముడు, మద్దిలేటి, ఎల్లయ్య, కెవి. జనార్దన్ రావు, ఆర్.శేషం రాజు, సి.హరి, శ్రీనివాసులు, కర్రెన్న పాల్గొన్నారు. **45, 46వ వార్డుల్లో :** సిపిఎం నగర కమిటీ సభ్యులు ఎస్ .మహమ్మద్ రఫీ అధ్యక్షతన నగరంలోని 45, 46వ వార్డులలోని నరసింహారెడ్డి నగర్, అశోక్ నగర్ , శ్రీనగర్ కాలనీ, లేబర్ కాలనీ, టీచర్స్ కాలనీ, అజీముద్దీన్ నగర్, భగత్ సింగ్ ప్రాంతాలలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేపట్టారు. సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి. రాముడు, నగర కమిటీ సభ్యులు జేఎండి. ఉస్మాన్ భాష. కెవిపిఎస్ నగర కార్యదర్శి ఎం. భాస్కర్ మాట్లాడారు. నాయకులు బి.గోపాల్, ప్రసాద్, మళ్లీ, శ్రీను, గోపాల్, హుస్సేన్ భాష, మల్లీ, చాంద్, నగేష్, బీరప్ప, గోవిందు, ప్రజాసంఘల కార్యకర్తలు పాల్గొన్నారు. **రోడ్డు సైడు చిన్న వ్యాపారస్తుల సంఘం :** ఈ నె 30న జరుగు బహిరంగ సభకు రోడ్ సైడ్ చిన్న వ్యాపారస్తులు తరలి రావాని సిఐటియు నగర నాయకులు షేక్ మొహమ్మద్ షరీఫ్ కోరారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో రోడ్డు సైడ్ చిన్న వ్యాపారస్తుల సంఘం సర్వసభ్య సమావేశం ఎక్బాల్ అధ్యక్షతన జరిగింది. సిఐటియు నగర అధ్యక్షులు అబ్దుల్ దేశాయ్, నగర నాయకులు షేక్ మొహమ్మద్ షరీఫ్‌లు పాల్గొని ప్రసంగించారు. షఫీ, గౌస్ బాషా, సల్కాపురం శాష, మాలిక్, శివ, మహేష్ నాయుడు, ఖాదర్ గౌస్, శ్రీనివాసులు, హన్స్ రాజ్, షాకీర్ పాల్గొన్నారు. **కర్నూలు హాస్పిటల్ :** సిపిఎం ఆధ్వర్యంలో వీకర్ సెక్షన్ కాలనీ, బీడీ వర్కర్స్ కాలనీ, సూర్యనారాయణ నగర్, ట్యాంకు సర్కిల్, ఆచారి బంకు, వాసు హోటల్, డిసీ ఏరియాలలో ప్రచారం చేపట్టారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె.సుధాకరప్ప, నగర కమిటీ సభ్యులు కె ప్రభాకర్, ఎం జమ్మన్న, కెవిపిఎస్ నగర కార్యదర్శి ఎం భాస్కర్ మాట్లాడారు. జానీ అబ్దుల్లా, గుర్రప్ప, మహేష్, గోపాల్, అజరయ్య, తిమ్మన్న, విఆర్ఎల్ హమాలీలు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ ఈ.పుల్లారెడ్డి

ప్రతి మహిళా లక్షాధికారి కావాలి : సెర్ప్ సిఇఒ

ప్రజాశక్తి -కోడుమూరు : ప్రతి ఒక్క మహిళ తమ కలలకు అనుగుణంగా జీవనోపాదులను ఉపయోగించుకొని కలలను సహకారం చేసుకొని అభివృద్ధి పథంలో నడవాలని సెర్ప్ సీఈఓ ఇంతియాజ్ అన్నారు. శనివారం కోడుమూరు మండలం మండల సమాఖ్య ఆఫీస్ నందు జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్క ఎస్సీ ఎస్టీ పేద మహిళ ఉన్నతి లోన్‌ను ఉపయోగించుకొని తమ జీవనోపాధులను మెరుగు పరుచుకోవాలన్నారు. ఉన్నతి మహిళ శక్తి ఆటో రిక్షా కింద మహిళలు ఆటోలు నడుపుకోవడానికి రూ. 3.50 లక్షల వడ్డీ లేని రుణాన్ని ఇవ్వనున్నట్లు చెప్పారు. తహసీల్దార్ బి జయన్న, ఎంపిడివో చంద్రశేఖర్, ఎపిడి శ్రీధర్ రావు, డిపియం (ఐబీ)అబ్దుల్ రహమాన్, ఎసి పుష్పావతి, ఓబీలు, యాంకర్ పర్సన్స్ పాల్గొన్నారు.

గ్రంధాలయ విశిష్టతను మెరుగుపరచాలి

ప్రజాశక్తి - సి బెళగల్ : గ్రంధాలయాల విశిష్టతను మెరుగుపరచుటలో లైబ్రరియన్లు శ్రద్ధ చూపాలని జిల్లా కార్యదర్శి కే ప్రకాష్ పేర్కొన్నారు. శనివారం బెళగల్‌లో లైబ్రరీని ఆయన తనిఖీ చేసి పాఠకుల రికార్డును పరిశీలించారు. ఇక్కడే సభ్యత్వం నమోదు సంఖ్యపెంచాలని, వేళలు పాటించాలన్నారు. లైబ్రరీ విశిష్టతపై పాఠకులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు తిప్పలు

ప్రజాశక్తి - మంత్రాలయం

జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంటున్న మనిషి చనిపోతే మృతదేహాన్ని శ్మశానానికి తీసుకెళ్లేందుకు కూడా అవస్థలు తప్పడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మృతదేహాన్ని శ్మశాన వాటికకు తీసుకెళ్లాలంటే సుమారు 2 కిలోమీటర్ల మేర మృతదేహాన్ని గోనె సంచిలో చేతులమీదుగా, ముళ్ల చెట్ల మధ్య తుంగభద్ర నది తీరానికి వెళ్లాల్సిన దుస్థితి ఉందని వాపోయారు. గ్రామంలో ఉన్న సుమారు ఏడు వేల జనాభా శ్మశానానికి పోవాలంటే దారి లేకుండా ఇబ్బందులు పడుతున్నారు. శ్మశానానికి సంబంధించిన సుమారు 3.54 ఎకరాల భూమి కబ్జాకు గురయింది. దారి లేకపోవడంతో మృతదేహాన్ని వరి పంటను దాటుకుని చిన్న గట్టుపై వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఇలాంటి దయనీయ స్థితి మండలంలోని చెట్నిహళ్లి గ్రామంలో చోటు చేసుకుంది. శుక్రవారం గ్రామానికి చెందిన యువకుడు వీరేష్ గౌడ్ గుండెపోటుతో మృతి చెందారు. శనివారం అంత్యక్రియలు చేసేందుకు మృతుడి బంధువులు పడిన అవస్థలు వర్ణనాతీతం. గతంలో శ్మశాన స్థల సమస్యపై గ్రామస్తులు మండల రెవెన్యూ అధికారులకు స్పందనలో వినతిపత్రం అందజేశారు. భూ సర్వే చేసి తూతూమంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకొన్నారు. గత పాలకులు, ఇప్పటి నాయకులు, కలెక్టర్, రెవెన్యూ అధికారులు స్పందించి శ్మశాన వాటికకు దారి చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యార్థుల కృషి అభినందనీయం : ఎంఇఒ

ప్రజాశక్తి - దేవనకొండ

క్రీడల్లో గుండ్లకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రాష్ట్ర, జాతీయస్థాయిలో పేరు వచ్చిందని, విద్యార్థుల కృషి అభినందనీయమని ఎంఇఒ తిమ్మారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు రావు, సీనియర్ ఉపాధ్యాయులు ఉచ్చీరప్ప తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయిలో కార్తీక్, రామ్ చరణ్, సుమిత్ర, లక్ష్మీ సాయి, రాధిక, మధుసూదన్ రావు, ట్రిపుల్ జంప్‌లో కార్తీక్ పాల్గొన్నారని తెలిపారు. జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో తేజస్ కుమార్ పాల్గొని పాఠశాలకు గుర్తింపు తెచ్చారని అన్నారు. గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థులకు ఊరేగింపు నిర్వహించారు.

ప్రణాళికబద్ధంగా పట్టణాభివృద్ధి : వైసిపి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణాభివృద్ధిని ప్రణాళికబద్ధంగా ముందుకు తీసుకెళ్తామని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని 23వ వార్డు రిలయన్స్ ట్రెండ్స్ పక్కన రూ.25 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామ, పట్టణంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందరికీ అందిస్తున్నట్లు తెలిపారు.

'కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలి'

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని సిఐటియు నాయకులు సి.గోవిందు, బి.రాముడు డిమాండ్ చేశారు. శనివారం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మున్సిపల్ విభాగంలో కాంట్రాక్టు కార్మికులు చాలీచాలని జీతాలతో పని చేస్తున్నారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపు రెగ్యులర్ చేస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీఇచ్చారని తెలిపారు. హామీని విస్మరించారని విమర్శించారు. యూనియన్ నాయకులు సాల్మన్, మునీంద్ర, ఇస్మాయిల్, దేవపుత్ర, లక్ష్మన్న, ఈరన్న, పల్లవి రాజు, పక్కీరప్ప, అబ్దుల్, రాజు, షఫీ పాల్గొన్నారు.

ముగిసిన దేవరగట్టు ఉత్సవాలు

హొళగుంద : మండలంలోని నెరణికి, నెరణికి తండా, కొత్తపేట కొండ గుహలో వెలసిన శ్రీమాల మల్లేశ్వర ఉత్సవాలు ముగిశాయి. ఈనెల 19న కంకణ ధారణతో మొదలైన ఉత్సవాలు 24న జైత్రయాత్ర (కర్రల సమరం), 26న రథోత్సవం, 27న గొరవయ్యలాట, గొలుసు తెంపుట, దేవదాసీల నృత్యాలు వంటి కార్యక్రమాలు జరిగాయి. వివిధ అవతారాల్లో పూజలందుకున్న శ్రీమాల మల్లేశ్వరులకు శనివారం వసంతోత్సవంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విగ్రహం మూర్తులను నెరణికి గ్రామానికి చేర్చడంతో ఉత్సవాలు ముగిశాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటుచేసుకోకుండా ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు విరాళం

మంత్రాలయం : వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు రాంపురం రెడ్డి సోదరులు రూ.1.46 లక్షల విరాళం అందజేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. శనివారం ఎమ్మిగనూరు పట్టణంలోని భీమా నిలయంలో టిటిడి బోర్డు సభ్యులు వై.సీతారామిరెడ్డి వాల్మీకి నాయకులకు నగదు అందజేశారు. మంత్రాలయంలోని ఆర్‌టిసి బస్టాండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేయనున్న వాల్మీకి విగ్రహానికి సహాయ, సహకారాలు అందిస్తామని సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, వైసిపి యువనేత వై.ప్రదీప్ రెడ్డి గతంలో వాల్మీకులకు మాట ఇచ్చారని, ఈ మేరకు రూ.1.46 లక్షల నగదును ఇచ్చినట్లు వాల్మీకి నాయకులు డిసి.తిమ్మప్ప, మండల ఉపాధ్యక్షులు పులికుక్క రాఘవేంద్ర, నాయకులు దుళ్లయ్య తెలిపారు. వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, ఉప సర్పంచి హోటల్ పరమేష్ స్వామి, ఎంపిటిసి జి.వెంకటేష్, మాజీ ఉప సర్పంచి గోర్కల్ కృష్ణస్వామి, నాయకులు జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

9 గంటల విద్యుత్ అందించి రైతులను ఆదుకోండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాధాకృష్ణ

ప్రజాశక్తి - హొళగుంద

ప్రభుత్వం రైతులకు 9 గంటలు విద్యుత్ అందించి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పిఎస్.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం మండలంలో 'ప్రజా రక్షణ భేరి' బస్సు యాత్ర కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 24 గంటలు రైతులకు విద్యుత్ అందిస్తామని హామీఇచ్చిందని తెలిపారు. అధికారంలో వచ్చాక 12 గంటలని చెప్పి ఇప్పుడు పూర్తిగా మాట మార్చిందని విమర్శించారు. విద్యుత్ సక్రమంగా సరఫరా చేయకపోవడంతో పంటలు ఎండి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. కర్నూలు జిల్లాను కరువుగా ప్రకటించి, రైతులకు 9 గంటల విద్యుత్ అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులతో కలిసి విద్యుత్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. సిపిఎం మండల కార్యదర్శి లింగంపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు నాగరాజు పాల్గొన్నారు. **ఆలూరు**లోని జ్యోతిబసు భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. సిపిఎం సీనియర్ నాయకులు కెపి.నారాయణ



కరపత్రాలను పంపిణీ చేస్తున్న రాధాకృష్ణ

స్వామి, మండల కన్వీనర్ షాకీర్ మాట్లాడారు. సిపిఎం ప్రజారక్షణ భేరి ఈనెల 30న ఆదోని నుంచి ప్రారంభమై ఆలూరు పాత బస్టాండ్‌లో జరిగే సభకు రైతులు, యువత, మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం నాయకులు కృష్ణ, ఈరన్న, నాగరాజు, మైనా, గోవర్ధన్ పాల్గొన్నారు. **మంత్రాలయం**లో సిపిఎం మండల కార్యదర్శి హెచ్.ఆంజనేయులు నేతృత్వంలో చేపట్టిన ఆటో జాతా స్థానిక రాఘవేంద్ర సర్కిల్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎమ్.డి.అంజిబాబు మాట్లాడారు. ప్రజా సమస్యలపై ఈనెల 30న ఆదోనిలో ప్రారంభం కానున్న సిపిఎం రాష్ట్ర బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు. అనుమానాలే రాష్ట్రాభివృద్ధి కోసం సిపిఎం రాష్ట్రవ్యాప్త జాతాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర విభజన హామీలైన ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. మంత్రాలయాన్ని ఆనుకొని తుంగభద్ర నది ఉన్నప్పటికీ మండలంలో సాగు, తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. తుంగభద్ర పక్కనే ఉన్న మాధవరం గ్రామంలో తాగడానికి నీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. సిపిఎం మండల నాయకులు ప్రకాష్, వీరేష్, ఆంధ్రయ్య, సురేష్, రంగయ్య పాల్గొన్నారు. **ఆదోని (రూరల్)** మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలో జీపు జాతా నిర్వహించారు. మండలంలోని ఢణాపురం, చాగీ, నారాయణపురం, నాగనాథనహళ్లి, బసాపురం, ఇస్వీ, కడితోట, జి.హోసళ్లి, హనవాళ్, పెద్దహరివాణం, ఎడవల్లి, బలాదూరు, సంతేకుడ్లూరు, చిన్నగోనెహాళ్, చిన్నహరివాణం, మదిరే గ్రామాల్లో జాతా సాగింది. సిపిఎం మండల కార్యదర్శి కె.లింగన్న, మండల కార్యదర్శి వర్గ సభ్యులు డి.రామాంజనేయులు, మండల కమిటీ సభ్యులు చిన్న తిక్కన్న, రామప్ప, భీమాంజనేయులు, అనీఫ్ బాష, చక్రవర్తి, అంజి పాల్గొన్నారు. **పెద్దకడబూరు** మండలంలో ఆటో జాతాను సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న, రైతుసంఘం జిల్లా నాయకులు పరమేష్ ప్రారంభించారు. సిఐటియు నాయకులు ఈరన్న పాల్గొన్నారు. **కౌతాళం** మండలంలోని ఉప్పరహాల్ గ్రామంలో ఆటో జాతా చేపట్టారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య, సిపిఎం మండల కన్వీనర్ ఈరన్న, నాయకులు ఉల్లిగయ్య, వీరేష్ పాల్గొన్నారు.



మంత్రాలయంలో మాట్లాడుతున్న అంజిబాబు

తాగునీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం

ప్రజాశక్తి - కోసిగి

కోసిగిలో తాగునీటి ఎద్దడి నివారణకు శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు వైసిపి మండల ఇన్‌ఛార్జీ పి.మురళీ మోహన్ రెడ్డి తెలిపారు. పులికనుమ రిజర్వాయర్ నుంచి, బుగేని చెరువు నుంచి తాగునీరందించే విధంగా ఇప్పటికే రూ.40 లక్షలతో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సొంత నిధులతో చెరువులో నీటిని నిల్వ చేసి, శుద్ధి చేసి అందిస్తామని చెప్పారు. శనివారం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ఐరనగల్లు శ్రీనివాసరెడ్డి, బెట్టనగౌడ్, పి.ఈరన్న, ఎన్.నాగరాజు, బసిరెడ్డి, దొడ్డి నర్సన్న, నరసింహులు గౌడ్, బుళ్లి నరసింహులుతో కలిసి పైపులైన్ల పనులను పరిశీలించారు. త్వరలోనే బుగేని చెరువుకు ట్రయిల్ రన్ ద్వారా నీటిని తోడిస్తామని వివరించారు.

8న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్

ఆస్పరి : కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం, విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం 8న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ, ఎఐవైఎఫ్, డివైఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ మండల కార్యదర్శులు రవి, ఈశ్వర్, రమేష్, శివ కోరారు. విద్యార్థి, యువజన నాయకుల ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రయివేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ శనివారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఎఐవైఎఫ్ మండల అధ్యక్షులు లక్ష్మన్న, నాయకులు నవీన్, రామకృష్ణ, ప్రకాష్, తాయప్ప, జస్వంత్ పాల్గొన్నారు.

సంక్షేమం ముసుగులో ప్రజల సొమ్ము లూటీ

- మాజీ ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం సంక్షేమం ముసుగులో ప్రజల సొమ్ము లూటీ చేస్తోందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర రెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక సోమప్ప మెమోరియల్ హాలులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నవరత్నాల పేరుతో రూ.10 వేలు ఇచ్చి వివిధ పన్నుల రూపంలో రూ.లక్షలు వసూలు చేస్తున్నారని తెలిపారు. ప్రజలు గమనించాలని కోరారు. జగన్ ఎక్కడికి వెళ్లినా అభివృద్ధి, సంక్షేమం గురించి మాట్లాడడం లేదని తెలిపారు. చంద్రబాబు త్వరలోనే బయటకు వస్తారని చెప్పారు. చంద్రబాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక తప్పుడు కేసు పెట్టి జైలుకు పంపారని విమర్శించారు. ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిని మరిచారని, రైతు బిడ్డ అంటూ చెప్పుకుంటున్న చెన్నకేశవ రెడ్డికి రైతుల సమస్యలు కనపడడం లేదా అని ప్రశ్నించారు. రాబోవు 2024 ఎన్నికల్లో టిడిపి విజయానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని కోరారు. అనంతరం బీవీని టిడిపి మైనారిటీ సెల్ అధ్యక్షులు హుసేన్ పీర, ప్రధాన కార్యదర్శి నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో సన్మానించారు. టిడిపి నాయకులు ఈరన్న గౌడ్, నాగరాజు గౌడ్, న్యాయ వాది రషీద్, సుందర్ రాజు, కొండయ్య చౌదరి, రామదాసు గౌడ్, దయాసాగర్, రామకృష్ణ నాయుడు, కలీముల్లా, దాదావలీ, ధామ నరసింహులు, రంగస్వామి గౌడ్, మధుబాబు, బందేనవాజ్, సలీం, సలాం, మల్లికార్జున, మిఠాయి నరసింహులు, మిన్నెల్లా, రైస్ మిల్ నారాయణ రెడ్డి, దేశాయి నెట్‌వర్క్ అధినేత గురురాజా రావు దేశాయి, చిన్న రాముడు, కాశీం వలీ, వెంకట్రామరెడ్డి, ధర్మపురం గోపాల్, గోనెగండ్ల నజీర్, తిరుపతయ్య నాయుడు, సర్పంచి హైమావతి, చంద్రశేఖర్, బేతాళ బడేసాబ్, రమేష్ నాయుడు, గాజులదిన్నె హనుమంతు, ఎన్వీ.రామాంజనేయులు, రంగస్వామి నాయుడు, నాగరాజు, పార్లపల్లి మల్లికార్జున, సోమేష్ రెడ్డి, మురళీ రెడ్డి, డీలర్ ఈరన్న, కొండన్న గౌడ్, శంకర్ గౌడ్, అయ్యలప్ప, బేతపల్లి రంగన్న, సోగనూరు దస్తగిరి, కటారి రాజేంద్ర, బచ్చాల రంగన్న, సోమన్న, జయన్న, అంజి, మాబు, ఈశ్వర్, నాగేష్ ఆచారి, వాల్మీకి రాజు పాల్గొన్నారు.



బీవీని సన్మానిస్తున్న మైనార్టీ నాయకులు

వైసిపి వైఫల్యాలను ప్రజలకు వివరించాలి

- సమావేశంలో టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి

ప్రజాశక్తి -పెద్దకడబూరు

వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను నియోజకవర్గంలో ప్రతి బూత్ ఇన్‌ఛార్జీ, యూనిట్ ఇన్‌ఛార్జీ, క్లస్టర్ ఇన్‌ఛార్జీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని టిడిపి ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి కోరారు. మండలంలోని ఓంనగర్ ఆశ్రమం దగ్గర మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, అన్యాయాలపై ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికీ వెళ్లి 'భవిష్యత్తుకు గ్యారెంటీ' ద్వారా ప్రజలకు అందజేసే సంక్షేమ పథకాల గురించి వివరించాలని తెలిపారు. వైసిపి నాయకులు ప్రతిపక్షాలపై కేసులు పెట్టడం, దౌర్జన్యాలు చేయడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని కోరారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, తెలుగు యువత జిల్లా కార్యదర్శి పన్నగ నాగశయన స్వామి, లీగల్ సెల్ అధ్యక్షులు బాబురావు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప డేని, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతి రాజు, కోట్రేష్ గౌడ్, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి ఎల్లారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, గోపాల్ రెడ్డి, చావిడి వెంకటేష్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మాధవరం అమర్‌నాథ్ రెడ్డి, కోసిగి మాజీ జడ్‌పిటిసి తొవి రామకృష్ణ, అశోక్ రెడ్డి, కోసిగి మండల కన్వీనర్ జ్ఞానేష్, వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న, నాడిగేని రంగన్న, వీరారెడ్డి, పంపాపతి, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉమర్ సాబ్, టిప్పు సుల్తాన్, చిన్నభూంపల్లి మాజీ సర్పంచి నరసింహులు, ఆర్‌టిఎస్ కన్వీనర్ దశరథ రాముడు, ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు విజయ్ కుమార్, మారెప్ప, యోబు, బొగ్గుల నరసన్న, రాజబాబు, ఉరుకుందు, సర్పంచి సురేంద్ర, సుజ్ఞానం, ఎరిగేరి వీరేష్, బెళగల్ సర్పంచి రామయ్య, తెలుగు యువత కోసిగి మండల అధ్యక్షులు నాడిగేని మహాదేవ్, బాపురం వెంకటరెడ్డి, వీరేష్ గౌడ్, మాలపల్లి చంద్ర పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి

వైసిపి ప్రభుత్వంలోనే వాల్మీకులకు పెద్దపీట



ఆదోనిలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

మంత్రి, ఎమ్మెల్సీలు, ఛైర్మన్లు అనేక పదవులు కట్టబెట్టి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాల్మీకులకు పెద్దపీట వేశారని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం వాల్మీకి జయంతి సందర్భంగా 1వ వార్డులో వెలిసిన వాల్మీకి మహర్షి మందిరాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకొని జీవన విధానాన్ని మార్చుకొని ముందుకు సాగాలన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పిస్తే వారి జీవన విధానం మారుతుందని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపారని తెలిపారు. ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, వైసిపి పట్టణ అధ్యక్షులు బి.దేవా, చంద్రకాంత్ రెడ్డి, సింహం నాగేంద్ర, మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత, జైపాల్, బిటి.లక్ష్మన్న, రామాంజి, లక్ష్మీనారాయణ, సుధాకర్ బాబు, వికె.వెంకటేశులు, రాజు, హరికృష్ణ, ఆంధ్ర లక్ష్మన్న, మల్లి, సురేష్, భవాని, చిన్న ఈరన్న, తాయన్న, జమీల్, షఫీ, పూలతోట రాముడు, శంకర్, కామప్ప, దస్తగిరి, మురళీ, రామకృష్ణ, శీన పాల్గొన్నారు. **ఆదోని** మండలంలోని వివిధ గ్రామాల్లో, పట్టణంలో వాల్మీకి మహర్షి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె ఆది కృష్ణమ్మ, జడ్‌పి మాజీ వైస్ ఛైర్మన్ తిక్కన్న, మాజీ కౌన్సిలర్ నీలకంఠప్ప, వెంకన్న హాజరయ్యారు. టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, రాముడు, మహేష్, సిపిఐ రాజు, జి.రామకృష్ణ, టిడిపి కౌన్సిలర్ పద్మావతి, జాలమంచి సర్పంచి గోవిందు, వాల్మీకి సంఘం నాయకులు బంగారయ్య, హుసేని, శాంతరాజు, మాజీ ఎంపిపి మురళీ, సాధిక్ వలీ, శ్రీనివాస్, నాగేంద్ర, భారత్, వీరేష్, నరసప్ప, రామాంజిని, దేవేంద్ర, వీరేష్, అజయ్, భోజప్ప, వెంకటేష్, గోవర్ధన్ పాల్గొన్నారు. **హొళగుంద**లో వాల్మీకి జయంత్యుత్సవాలకు ముఖ్య అతిథులుగా వైసిపి ఆలూరు ఇన్‌ఛార్జీ గుమ్మనూరు నారాయణస్వామి, దేవరగట్టు ఆలయ కమిటీ ఛైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు హాజరయ్యారు. అంతకుముందు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. సిరుగుప్ప మాజీ ఎమ్మెల్యే సోమలింగప్ప పాల్గొన్నారు. **పెద్దకడబూరు**లో వాల్మీకి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు విజేంద్రారెడ్డి, బ్రహ్మయ్య ఆచారి, లింగన్న, దస్తగిరి పాల్గొన్నారు. **ఆస్పరి**లోని సొసైటీ కార్యాలయంలో సిఇఒ అశోక్ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతిని కనుల పండువగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సొసైటీ ఛైర్మన్ గోవర్ధన్, వైసిపి మండల కన్వీనర్ పెద్దయ్య, మండల మాజీ కన్వీనర్ రామాంజనేయులు, టిడిపి మాజీ కన్వీనర్ ఎస్.తిమ్మన్న మాట్లాడారు. వాల్మీకుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత కృషి చేయాలని కోరారు. ఆస్పరితో పాటు హాలిగేరి, బిణిగేరి గ్రామాల్లో వాల్మీకి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంచి పెట్టారు. విద్యా కమిటీ ఛైర్మన్ గోవర్ధన్, నాయకులు తిమ్మప్ప, చిన్నయప్ప, రాజకుమార్, శేషాద్రి నాయుడు, భీమన్న, వెంకటేష్, చిన్నా రెడ్డి, నారాయణ, నాయుడు, రామకృష్ణ, శ్రీరాములు, నాగన్న,శివ, అశోక్, వీరేంద్ర, రామాంజనేయులు, సుధాకర్, నరసింహ, మంజునాథ్, తిమ్మయ్య, యుగంధర్, రంగస్వామి, ప్రకాష్, గోవిందరాజులు పాల్గొన్నారు. **దేవనకొండ** మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలో వాల్మీకి దేవాలయంలో వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకులు నిర్వహించారు. విఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున మాట్లాడారు. వాల్మీకి మహర్షి అందరివారని, ఆయనను కులమతాలకు అతీతంగా పూజిస్తున్నారని తెలిపారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఊరేగించారు. వైసిపి మండల నాయకులు దివాకర్ నాయుడు, వాల్మీకి నాయకులు చింతమాను మద్దిలేటి, ఎల్లబోయే సుంకన్న, తలారి చింపి ఈరన్న, గొర్ల సుంకన్న, సురేంద్ర నాయుడు, సుధాకర్, పుల్లయ్య, రాజు, మల్లికార్జున, వీరేంద్ర పాల్గొన్నారు. **కౌతాళం**, తోవి, బదినేహాల్, కుంబాలనూర్ గ్రామాల్లో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాల్మీకి నాయకులు గోతులదొడ్డి ఉలగయ్య, సతీష్ నాయుడు, వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, వైసిపి నాయకులు తోవి నరసప్ప, కౌతాళం సర్పంచి పాల్ దినకర్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, ఉప సర్పంచి తిక్కయ్య, చౌదరి బసవరాజ్, వెంకోబా, దాట్ల సుబ్బరాజు, టిడిపి నాయకులు చెన్న బసప్ప, సిద్ధు, మంజు పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు (రూరల్)**లో కేంద్ర మాజీ మంత్రి, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న, జిల్లా వక్ఫ్ బోర్డ్ మాజీ డైరెక్టర్ జి.అల్తాఫ్, రాష్ట్ర సగర (ఉప్పర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, టిడిపి నాయకులు ముగతి వీరారెడ్డి, బోయ కురుమన్న, బోయ చిన్న హనుమంతు, కురువ వీరేష్, బోయ శ్రీనివాసులు, బోయ నాగరాజు, బోయ నడువులయ్య, టిడిపి పట్టణ ముస్లిం, మైనార్టీ నాయకులు కెఎమ్‌డి.అబ్దుల్ జబ్బార్, ఆఫ్ఘాన్ వలీ బాషా, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, దర్జీ మోషన్న, ఎస్.సాల్మన్ పాల్గొన్నారు. **నందవరం** మండలంలో వాల్మీకి చిత్రపటానికి పూల మాలలు వేసి, ఊరేగింపు నిర్వహించారు.



ఆదోనిలో మాట్లాడుతున్న గుడిసె కృష్ణమ్మ



ఆస్పరిలో నివాళులర్పిస్తున్న నాయకులు

'సురక్ష'ను సద్వినియోగం చేసుకోవాలి

- వైసిపి రాష్ట్ర నాయకులు తెర్నేకల్ సురేందర్‌రెడ్డి

ప్రజాశక్తి - దేవనకొండ

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైసిపి రాష్ట్ర నాయకులు, జెసిఎస్ కోఆర్డినేటర్ తెర్నేకల్ సురేందర్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని తెర్నేకల్ గ్రామంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' నిర్వహించారు. సురేందర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయి శిబిరాన్ని సందర్శించారు. అక్కడి వైద్యులతో మాట్లాడి శిబిరానికి వచ్చిన ప్రజలకు చేస్తున్న ఆరోగ్య పరీక్షలను, అందుబాటులో ఉన్న మందులను అడిగి తెలుసుకున్నారు. 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరంలో అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణులకు ఎలాంటి పౌష్టికాహారం అందిస్తున్నారో వారిని అడిగి తెలుసుకున్నారు. సర్పంచి అరుణ్ కుమార్, ఉప సర్పంచి సులోచనమ్మ భర్త వీరన్న, ఎంపిటిసి నామాల శ్రీను, మాజీ ఎంపిటిసి ఈరన్న, వైసిపి జిల్లా కమిటీ మెంబర్ వాల్మీకి రాఘవేంద్ర, పంచాయతీ కార్యదర్శులు రాముడు, సునీత, వీరో మునీర్ బాషా, వైసిపి నాయకులు వెంకటరాముడు, నాగరాజు, ఏసేపు, నాగన్న, లింగన్న, డాక్టర్ అతావుల్లా, డాక్టర్ కల్యాణ్, డాక్టర్ పుష్ప పాల్గొన్నారు. **మంత్రాలయం** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంపిడిఒ మణిమంజరి అధ్యక్షతన 'జగనన్న ఆరోగ్య సురక్ష' నిర్వహించారు. వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి వచ్చినట్లు తెలిపారు. సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, ఉప సర్పంచి పరమేష్ స్వామి, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, ఎంపిటిసి వెంకటేష్ శెట్టి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, పాల్గొన్నారు. **ఆస్పరి** మండలం యటకలు గ్రామంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' నిర్వహించారు. సర్పంచి సుధమ్మ, సైకాలజిస్ట్ డాక్టర్ కల్పన, డాక్టర్ బాలకృష్ణా రెడ్డి, మాధవి లత, శశిధర్, ఐసిడిఎస్ సిడిపిఒ నిర్మలాదేవి, సూపర్‌వైజర్ పద్మావతి, పంచాయతీ కార్యదర్శులు చిన్న వెంకటేష్, సురేష్, వైసిపి నాయకులు పెద్ది రెడ్డి, లక్ష్మన్న, సతీష్ పాల్గొన్నారు.





పోస్టర్‌ను విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ తదితరులు

వైభవంగా వజ్రోత్సవ వేడుకలు

- శ్రీశైలం డ్యాం, ఉన్నత పాఠశాల, ప్రభుత్వ వైద్యశాలకు 60 ఏళ్లు
- పూర్వ విద్యార్థుల కలయిక మరపురానిది

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం డ్యాం, ప్రాజెక్టు ఉన్నత పాఠశాల, ప్రభుత్వ వైద్యశాల ఏర్పడి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రెండు రోజుల వజ్రోత్సవ వేడుకలు శనివారం సున్నిపెంటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వైభవంగా జరిగాయి. వజ్రోత్సవ వేడుకలను పూర్వ విద్యార్థుల సంఘం ఛైర్మన్, సిబిఐ మాజీ డైరెక్టర్ వివి. లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి చేతుల మీదుగా సావనీర్‌ను ఆవిష్కరించారు. అనంతరం పలువురు పూర్వ విద్యార్థులు గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ వజ్రోత్సవ వేడుకల్లో 1965 నుండి ఇప్పటి వరకు ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిధ రంగాలలో స్థిరపడిన ఉద్యోగులు, ప్రస్తుత విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఒక ప్రత్యేక స్థానం ఉంది : ఎమ్మెల్యే

సున్నిపెంటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఒక ప్రత్యేక స్థానం ఉందని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. వజ్రోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. ఈ ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది పూర్వ విద్యార్థులు ఐపిఎస్, గ్రూప్-1 సాధించి ఉన్నత అధికారులుగా స్థిరపడి ఉన్నత శిఖరాలను అధిరోహించారని చెప్పారు. శ్రీశైలం మండలానికి కూడా ఒక విశిష్టత ఉందని, అభివృద్ధి దిశగా రూపు దిద్దుకుంటుందని చెప్పారు. గతంలో నుండి పార్టీలకు అతీతంగా మండలానికి మంచి పేరు ఉందని, రాజకీయంగా, విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో ఒక ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు.



వజ్ర సంకల్పం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శిల్పా, వివి. లక్ష్మీనారాయణ తదితరులు

మంచి నడవడికలతోనే విజయం : వివి.లక్ష్మీనారాయణ

విద్యార్థులు మంచి నడవడికలతో పాటు పెద్దలను, ఉపాధ్యాయులను గౌరవించి అడుగు ముందుకు వేస్తే విజయం తనంతట తానే వరిస్తుందని పూర్వ విద్యార్థుల సంఘం ఛైర్మన్, సిబిఐ మాజీ జెడి వివి. లక్ష్మీనారాయణ అన్నారు. అనంతరం పలువురు పూర్వ విద్యార్థులు, వక్తలు, ఉపాధ్యాయులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీశైల దేవస్థానం ఈవో పెద్దిరాజు పూర్వ విద్యార్థి నంద్యాల డిఇఒ సుధాకర్ రెడ్డి, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎం.బాలకాశి, స్థానిక వైసిపి నాయకులు వట్టి వెంకటరెడ్డి, ఎం.ఎ.రజాక్, 1965 నుండి ఇప్పటి విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, రిటైర్డ్ ఉద్యోగులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫుడ్ ఫెస్టివల్‌ను సద్వినియోగం చేసుకోండి

- జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అధిక ప్రోటీన్, మినరల్స్, విటమిన్స్ ఇచ్చే రొయ్యలు, చేపల ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సామూన్ తెలిపారు. శనివారం నాడు కలెక్టరేట్లోని ఆయన ఛాంబర్‌లో ఫుడ్ ఫెస్టివల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధిక పోషక విలువలనిచ్చే ఫుడ్ ఫెస్టివల్‌ను ఆహార ప్రియులు ఉపయోగిం చుకోవాలని సూచించారు. నవంబర్ 3, 4, 5వ తేదీల్లో కర్నూలు నగరంలోని రావూరి గార్డెన్స్‌లో మత్స్య శాఖ, భూమి ఆర్గానిక్‌లతో నిర్వహిస్తున్న ఫుడ్ ఫెస్టివల్‌ను ఉపయోగించుకోవాలన్నారు. రొయ్యల ఫుడ్ ఫెస్టివల్ లో వినియోగదారులు, పారిశ్రామిక వేత్తలు విరిగిగా పాల్గొని ఫిష్ ఆంధ్రా బ్రాండ్ క్రింద లక్ష నుండి రూ.50 లక్షల వరకు గల యూనిట్లను, కోటి రూపాయల విలువగల అక్వా హబ్ ను ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, హౌసింగ్ పీడీ వెంకట సుబ్బయ్య, జిల్లా పంచాయతీ అధికారి మంజులవాణి జిల్లా మత్స్యశాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

బిజెపికి కొమ్ముకాస్తున్న పార్టీలను వ్యతిరేకించండి : సిపిఎం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపికి కొమ్ముకాస్తున్న పార్టీలను వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.నాగేశ్వరావు, సీనియర్ నాయకులు కె.భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ నెల 31న ప్రజారక్షణ భేరి బస్సు జాతాను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచార జీపు జాతాను శనివారం నందికొట్కూరు ఆర్టీసీ బస్టాండ్ దగ్గర సిపిఎం ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నాయకులు పకీరు సాహెబ్ అధ్యక్షత వహించారు. జీపు జాతా మల్యాల, శాతనకోట, అల్లూరు, వడ్డెమాను, కోనేటమ్మపల్లె, బ్రాహ్మణకొట్కూరు గ్రామాలలో సాగింది. ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని, ప్రజా ప్రణాళిక అమలుకు, అసమానతలు లేని అభివృద్ధి కోసం ఈ నెల 30 నుండి ప్రజారక్షణభేరి బస్సు జాతా ప్రారంభమై 31న నందికొట్కూరు పట్టణానికి చేరుకుంటుందని తెలిపారు. ఈ బస్సు జాతాలో ప్రజలు, కార్మికులు, కర్షకులు, రైతులు, పెద్ద ఎత్తున పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బెస్తరాజు, టి.గోపాలకృష్ణ, టి.ఓబులేష్, ఈశ్వరమ్మ, ఆర్.జయ, కెవి మదిలేటి, బొల్లెద్దుల రాజు, నరసింహులు, బొల్లెద్దుల ఏసేపు, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు. **మిడుతూరు** : ప్రజా రక్షణ బేరి బస్సు జాతాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు కోరారు. సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన జీపు ప్రచార జాతా మిడుతూరు మండలం నాగలూటి, పైపాలెం, కడుమూరు, చౌట్కూరు, బన్నూరు, దేవనూరు, చింతపల్లి, మిడుతూరు తదితర గ్రామాల్లో కొనసాగింది. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి టి.ఓబులేసు అధ్యక్షత వహించారు. సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు చంటి, బన్నూరు గ్రామస్తులు బాలకష్ణ వెంకటేశ్వర్లు, సోపు సాహెబ్, జయన్న, సుంకన్న, స్వామి దాసు, హెూటల్ మాబు, అన్నుస సుదర్శన్ రెడ్డి, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు. **వెలుగోడు** : నవంబర్ 15న విజయవాడలో జరిగే ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు వి యేసు రత్నం, సీనియర్ నాయకులు యాదాటి నాగేంద్రుడు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రామదాసు, సిఐటియు మండల అధ్యక్షులు వి.నాగమోహన్‌లు కోరారు. వెలుగోడు పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ప్రజా రక్షణ బేరి కరపత్రాలు, స్టిక్కర్లను వారు విడుదల చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటయ్య, ఎర్ర భాష, కిషోర్, కృష్ణ, నూరుల్లా, సుధాకర్, ఖాదర్ వలీ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. **బేతంచెర్ల:** ఈ నెల 31న నంద్యాల పట్టణంలో జరుగు ప్రజారక్షణ భేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి అర్.ఈశ్వరయ్య కోరారు. సిపిఎంకార్యాలయంలో పార్టీ మండల కమిటి సభ్యులు ఆర్.వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగిన కమిటి సమావేశంలో ఆర్. ఈశ్వరయ్య మాట్లాడారు. అసమానతలు లేని అభివృద్ధిని సాధిద్దాం అని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటి సభ్యులు ఎస్.రహ్మతుల్లా, వి.సుబ్బరాయుడు, ఎన్.కె. నాగలక్ష్మి, వై.పుష్పావతి, ఎన్.తిమ్మయ్య, ఎం.చంద్ర, తదితరులు పాల్గొన్నారు. **ప్రజా ప్రణాళిక పోస్టర్ల ఆవిష్కరణ..** సిపిఎం తలపెట్టిన ప్రజా రక్షణ ప్రణాళిక అమలుకై ఐక్యంగా పోరాదమని బేతంచర్ల సిపిఎం పట్టణ కార్యదర్శి వైబి. వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వై ఎల్లయ్యలు పేర్కొన్నారు. సిపిఎం కమిటీ సభ్యుడు ఎస్ కే బాష ఆధ్వర్యంలో బేతంచెర్ల సిపిఎం కార్యాల యంలో ప్రజా ప్రణాళిక పోస్టర్లనను విడుదల చేశారు. ఈ సందర్భంగా వైబి వెంకటేశ్వర్లు, వై ఎల్లయ్యలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కమిటీ సభ్యులు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఏం. మధు శేఖర్, సిహెచ్ మదిలేటి స్వామి, ఏ మద్దిలేటి స్వామి, కృష్ణమూర్తి, తిరుమ లేశు, ఇనుసుభాష్, వెంకట్ రాముడు, నాగేశ్వరరావు, రాజు పాల్గొన్నారు.



నందికొట్కూరు టౌన్ : మాట్లాడుతున్న ఎం. నాగేశ్వరరావు

వాల్మీకి రచనలను ఆకలింపు చేసుకోవాలి

ఘనంగా వాల్మీకి జయంతి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వాల్మీకి రచనలను ఆకలింపు చేసుకుని ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని నంద్యాల పార్లమెంట్ సభ్యులు బ్రహ్మానంద రెడ్డి అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద వాల్మీకి మహర్షి జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్మన్ మాబ్బునిసా, డిఆర్ఓ పుల్లయ్యలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఆదికవి రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన బాటలో నడవాలని ఆకాంక్షించారు. మహా గ్రంథమైన రామాయణాన్ని రచించి భావితరాలకు మానవతా విలువలను చాటి చెప్పారన్నారు. 24 వేల శ్లోకాలతో రామాయణాన్ని అద్భుతంగా రచించి సమస్త మానవాళికి ఆదర్శనీయులయ్యారన్నారు. ఎమ్మెల్సీ ఇషాక్ బాషా మాట్లాడుతూ హింద ువులకు ఆరాధ్య గ్రంథమైన రామాయణాన్ని రచించిన మహెూన్నత వ్యక్తి వాల్మీకి అని కొనియాడారు. చదువులేని వ్యక్తి అయినప్పటికీ చిన్న సంఘటనతో పరివర్తన చెంది రామాయణ గ్రంధాన్ని రచించారన్నారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని కోరారు. జిల్లా రెవిన్యూ అధికారి పుల్లయ్య మాట్లాడుతూ వాల్మీకి జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుకుంటుందన్నారు. **నంద్యాల రూరల్ :** వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని వాల్మీకి సంఘ నాయకులు మీనిగ లక్ష్మయ్య పేర్కొన్నారు. నంద్యాల మండల పరిధిలోని చాపిరేవుల గ్రామంలో వాల్మీకి సంఘం నాయకుల ఆహ్వానం మేరకు నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పాల్గొని వాల్మీకి మహర్షి దేవాలయంలో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేకి వాల్మీకి సంఘ నాయకులు సన్మానించారు. బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ రామాయణ మను గొప్ప కావ్యాన్ని రచించినటువంటి గొప్ప వ్యక్తి వాల్మీకి మహర్షి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు మినిగే లక్ష్మయ్య,కాశన్న,వెంకటేస్వర్లు,వెంకట నాయుడు, మద్ది లేటి, పాల వెంకటేస్వర్లు, లింగన్న,లక్ష్మీ నారాయణ,కొండన్న,రమణ, నంద్యా ల మండల కన్వీనర్ గురునాథ్ రెడ్డి, ఎంఎన్‌సి ఫ్లోర్ లీడర్ మహ బూబ్ వలి,గ్రామ నాయకులు సూర్య చంద్ర రెడ్డి,కొమ్మ హరి,చిలకల సుబ్బా రాయుడు, వాల్మీకి బంధువులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. **అవుకు :** వాల్మీకి మహర్షి గొప్ప కవి అని అవుకు మండల వాల్మీకి సంఘ అధ్యక్షుడు బోయ ఎర్రన్న కొనియాడారు. మండలంలో అవుకు, సింగనపల్లి, రామాపురం తదితర గ్రామాల్లో వాల్మీకి జయంతి వేడుకలను జరుపుకున్నా రు. వాల్మీకి సంఘ అధ్యక్షుడు బోయ ఎర్రన్న, వైస్ ప్రెసిడెంట్ బోయ మీనిగే శ్రీరామ్, చిన్న రాముడు,జగన్,హరి ప్రసాద్,బోయ రాజు, మహేష్, రాముడు, సంజీవరాయుడు, బాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** రామాయణాన్ని రచించి మహాకావ్యాన్ని మనకు అందించిన వాల్మీకి మహర్షి నేటి యువతకు ఆదర్శమని ఎంవీర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులికొండన్న అన్నారు. కొలిమిగుండ్ల మండల కేంద్రంలో ఎంవీర్‌పిఎస్ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకల ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంవీర్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులికొండన్న, ఉపాధ్యక్షులు మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ లాలుస్వామి నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురోహితులు ఆలూరు రాఘవేంద్ర ప్రసాద్‌తో వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పులి కొండన్న మాట్లాడారు. వాల్మీకులు ఐక్యతగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దేవాదుల పవన్ గోపాల్,పెద్దయ్య రామ్మూర్తి కంబగిరి,శేఖర్,సుధాకర్ రాము,ఎంవీఆర్ పిఎస్ యూత్ సభ్యులు మెడగట్టునరసింహ తలారి హర్ష, కొత్తబోయన వంశీ, సూరీడు లక్ష్మి ధర్ హరి,పలువురు వాల్మీకులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్లలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో** వాల్మీకి చిత్రపటానికి పూజలు నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు మాజీ ఎంపీపీ రామాంజనేయులు, మాజీ సర్పంచ్ సీతారామయ్య, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్, బెలం మాజీ సర్పంచ్ హుస్సేనయ్య, పకీర నాయుడు, ఎం కె నాయుడు, వి ప్రసాద్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు. **పాణ్యం :** మండలంలోని తమ్మరాజుపల్లి గ్రామం వాల్మీకి యూత్ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లా సురేష్ బాబు, తొట్టి రవికుమార్, మండ్ల మధు, మండ్ల మహేంద్ర, నక్క కేశవులు ,నక్క కేశాలు, సింపినేని వేణు, టేకూరి మహేష్ ,పుసులూరి మనోహర్, ప్రసాదు, నక్క రాజేష్, పెరుగు శివకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల** పట్టణంలోని నంద్యాల రహదారిలోగల వాల్మీకి దేవాల యం ఆవరణమునందు వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను **మిగతా 6వ పేజీలో...**



వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్సీ, మున్సిపల్ ఛైర్ పర్సన్ డి ఆర్ఓ తదితరులు

అనుమతులు లేని ఆస్పత్రులను సీజ్ చేస్తాం

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. వెంకటరమణ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని, అనుమతులు లేకుంటే సీజ్ చేస్తామని డిఎంహెచ్ఓ డా.వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. జిల్లాలో వైద్యాధికారులు మూడు బృందాలుగా ఏర్పడి పట్టణ ప్రాంతాలలో మూడు ఆసుపత్రులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన పిదప లోపాలు గుర్తించినట్లు వెల్లడైన నేపథ్యంలో సరైన అనుమతులు లేని ఆస్పత్రులను నిర్వహిస్తే సంబంధిత ఆస్పత్రి యాజమాన్యాలపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామ న్నారు. తనిఖీ చేసిన ఆస్పత్రులలో పేషంట్ల నుండి ఫీజులు అధికంగా వసూలు చేయడం, ఆరోగ్యశ్రీ కార్డు అనుమతి వున్నా లేదని చెప్పి ఇబ్బందులకు గురి చేయడం, అనుమతి లేకుండా పిసిపిఎన్డిటి సెంటర్లు రన్ చేయడం లాంటివి గుర్తించి సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశామన్నారు. ఆరోగ్యశ్రీకి సంబంధించి ఆరోగ్య మిత్రలు కూడా పేషంట్లకు సహకరించక, సక్రమంగా పనిచేయకపోతే వారికి కూడా నోటీసులు జారీ చేయడంతో పాటు తగు తీవ్ర కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల నుండి రోగులకు ఇబ్బందులు ఎదురైతే టోల్ ఫ్రీ 104 కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చుని ఆయన తెలిపారు. అలాగే డీఎంహెచ్వో కార్యాలయం ఫోన్ 9440083104, ఆరోగ్యశ్రీ సంబంధించి 9642606049కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వొచ్చని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న పేషెంట్లు ఎవరికి ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని డబ్బు చెల్లించాలని ఆస్పత్రులు ఒత్తిడి తీసుకువస్తే తమకు ఫిర్యాదు చేయాల్సిందిగా డిఎంహెచ్ఓ ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని ఆర్పిఆర్పి రెసిడెన్షియల్ పాఠశాల, కోట కందుకూరు లోని మోడల్ స్కూలులో పోస్టల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలను శనివారం నిర్వహి ంచారు. డిజిటల్ ఇండియా ఫర్ న్యూ ఇండియా అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీలను ప్రిన్సిపాల్ సంధ్యారాణి, రాజు పర్యవేక్షించారు. దాదాపు 500 మంది విద్యార్థినిలు పరీక్షల్లో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా పోస్టల్ డిపార్ట్మెంట్ భాస్కరరావు, బాలన్న, జాఫర్ తదితరులు మాట్లాడుతూ వ్యాసరచన పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు.



విద్యార్థులతో నిర్వహకులు

అసమానతలు లేని అభివృద్ధి కోసం..

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

అసమానతలు లేని అభివృద్ధి కోసం సీపీఎం పార్టీ ప్రణాళికను విడుదల చేసింది. ఆ ప్రణాళికను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రజా రక్షణ భేరి పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా మూడు ప్రాంతాల నుండి బస్సు యాత్రలు నిర్వహించను న్నారు. అందులో రాయలసీమ ప్రాంతానికి సంబంధించిన బస్సు యాత్ర ఈ నెల 30న ఆదోనిలో ప్రారంభం కానుంది. ఉదయం ఆదోనిలో బహిరంగ సభ నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం కర్నూలులో బహిరంగ సభ జరగనుంది. 31న బస్సు యాత్ర ఆత్మకూరు మీదుగా నంద్యాలకు చేరనుంది. బస్సు యాత్ర జయప్రదం కోసం సీపీఎం నాయకులు జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిపిఎం తన ప్రత్యామ్నాయ ప్రణాళికలో రూ.400కే గ్యాస్ కనెక్షన్ ఇవ్వాలని, రూ.60కే పెట్రోల్, డీజిల్ ఇవ్వాలని, పెన్షన్లు రూ. 5వేలు ఇవ్వాలని, మెగా డిఎస్సి విడుదల చేసి 4 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, మధ్య తరహా పరిశ్రమలకు, యాజమాన్యాలకు ప్రభుత్వాలు రాయితీలు ఇవ్వాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, పెండింగ్ ఉన్న సాగునీటి ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలని, స్వామినాథన్ సిఫారసులు అమలు చేసి రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, రసాయనిక ఎరువుల ధరలు అదుపు చేయాలని, చదువుకున్న నిరుద్యోగులకు రూ.ఐదువేల నిరుద్యోగ భతి ఇవ్వాలని ప్రణాళికలో పేర్కొన్నారు. వ్యవసాయ కార్మికులకు 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని, పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని, భూమిలేని నిరుపేదలకు రెండున్నర ఎకరాల భూమి ఇవ్వాలని, కౌలు రైతులకు కౌలు రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని, రచయితలపై, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, లౌకికతత్వాన్ని కాపాడాలని, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని, వెనకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి నిధులు కేటాయించాలని ప్రణాళికలో పేర్కొన్నారు.

ప్రయివేటు దారి దోపిడీ.. పండుగ సీజన్ వచ్చిందంటే ప్రయివేటు ఆపరేటర్లు వసూళ్ల పండగ చేసుకుంటున్నారు. దసరా సందర్భంగా ఇష్టానుసారంగా బస్సుల ఛార్జీలను పెంచేసి ప్రయాణికులను నిలువు దోపిడీ చేసేశాయి. రద్దీకి అనుగుణంగా ఛార్జీలను బాదేశారు. దసరా సెలువులు రావడంతో ప్రయివేటు బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు పర్సు ఖాళీ కాక తప్ప లేదు.

అవీ..ఇవీ..అన్నీ..

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అమర వీరులకు నివాళులు అర్పించారు. వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కడప ఉక్కు పరిశ్రమ సాధన కోసం నవంబర్ 8న విద్యా సంస్థల బందుకు సంబంధించిన గోడ పత్రికలను విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ఆవిష్కరించారు. జిల్లా వ్యాప్తంగా దసరా వేడుకలు నిర్వహించారు. దుర్గ మాత విగ్రహాలను నిమజ్జనం చేశారు. శ్రీశైలంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. నంద్యాలలో దసరా శక్తి వేషాల పోటీలు నిర్వహించారు. టీడీపీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జగనాసుర దహనం చేపట్టారు. ఐఎంఎ నంద్యాల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డాక్టర్ వసుధ రాణి, కార్యదర్శిగా డాక్టర్ పనిల్ కుమార్‌ను ఎన్నుకున్నారు.



పేదల ఆరోగ్యానికి భరోసా



మందులు పంపిణీ చేస్తున్న ఎంపీ ఎమ్మెల్సీ మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రజల ఆరోగ్య సమస్యలకి స్థానికంగానే స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా చికిత్స అందించడమే ధ్యేయంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారని ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్ మాబున్నిసా అన్నారు. శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని 4వ వార్డు, పార్క్ రోడ్డు సచివాలయంనకు ఆత్మకూరు బస్టాండ్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 170 మంది కంటి పరీక్షలను, 32 మంది గుండెకు సంబంధించిన పరీక్షలను చేసి మందులను ఉచితంగా అందజేశారు. 4వ వార్డు కౌన్సిలర్ తబ్రెజ్ ప్రజల కొరకు వార్డు నుండి క్యాంప్ జరిగే ప్రదేశం వరకు వాహనాలను ఏర్పాటు చేసి వారు ఆరోగ్య సేవలు పొందడం కొరకు విశేష కృషి చేశారని ఎంపీ, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, ఇతర ప్రజా నాయకులు ప్రసంసించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో కృషి చేసిన వారందరికీ కౌన్సిలర్ తబ్రెజ్ ధన్యవాదాలు తెలిపారు.

కొలిమిగుండ్ల : పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించిన ఘనత సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి శనివారం అన్నారు. కొలిమిగుండ్ల మండలంలోని తిమ్మనాయుని పేట గ్రామంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జడ్పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి కోట్లాది రూపాయలు నిధులు ఖర్చు చేస్తోందని ప్రజలు సద్వినియోగంచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి పేరం సత్య నారాయణ రెడ్డి, నందిపాడు సర్పంచ్ గురివిరెడ్డి, పేరం నంది కిషోర్ రెడ్డి, ఎంపీడీవో జీవీ ప్రసాద్ రెడ్డి, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లె : జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద ప్రజలకు రక్షణ లాంటిదని ఎంపీడీవో శివరామయ్య, ఎంపీపీ మానసవీణలు పేర్కొన్నారు. శనివారం మండలంలోని పసుపల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపీడీవో, ఎంపీపీ, వైసిపి మండల కన్వీనర్ సన్నల జనార్దన్ రెడ్డిలు ప్రారంభించారు. టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివశంకరుడు ఆధ్వర్యంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ నల్లగట్ల వెంకటేశ్వర్లు, వైసీపీ నాయకులు చిన్నరాజుపాలెం పాపన్న, ఈశ్వర్ నాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శి సుబ్బమ్మ, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **రుద్రవరం :** రుద్రవరం సచివాలయం- 2 పరిధిలో సర్పంచ్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మెబ్బు బాలస్వామి, ఎంపీడీవో మధుసూదనరెడ్డి, వైసిపి నాయకులు బైరి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



శ్రీశైలం ఆలయ తలుపులు మూసిస్తున్న దృశ్యం

పాక్షిక చంద్రగ్రహణంతో ఆలయాల ద్వారాలు మూసివేత

ప్రజాశక్తి - శ్రీశైలం

పాక్షిక చంద్రగ్రహణం సందర్భంగా శనివారం శ్రీశైలం ఆలయ ద్వారాలు సాయంత్రం 5 గంటల నుండి మూసివేశారు. మధ్యాహ్నం 3:30 గంటల వరకు మాత్రమే భక్తులకు స్వామివారి సర్వ దర్శనం అవకాశం కల్పించారు. సామూహిక అభిషేకాలు ఉదయం మాత్రమే నిర్వహించారు. మధ్యాహ్నం మూడున్నర గంటలకు మంగళ వాయిద్యాలు, సుసాంధ్యం, సాయంకాలం పూజలు, మహా మంగళ హారతులు నిర్వహించారు. ఆ తర్వాత 5 గంటలకు ఆలయ ద్వారాలు మూసి వేశారు. ఆదివారం తెల్లవారుజామున ఆలయ ద్వారాలు తెరిచి ఆలయ శుద్ధి సంప్రోక్షణ, ప్రాతఃకాల పూజలు నిర్వహించిన తర్వాత ఉదయం 7 గంటల నుండి దర్శనాలు, అభిషేకాలు, ఆర్జిత అభిషేకాలు యధావిధిగా కొనసాగుతాయని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి పెద్దిరాజు తెలిపారు. **మహానంది :** మహానంది దేవస్థానంలో పాక్షిక చంద్ర గ్రహణం సందర్భంగా శనివారం సాయంత్రం నాలుగు గంటలకు ఆలయ తలుపులు మూసి వేసినట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. సాయంత్రం నాలుగు గంటల నుండి ఆదివారం ఉదయం ఆరు గంటల వరకు మహానందీశ్వర స్వామి, శ్రీ కామేశ్వరి దేవి ఆలయాల తలుపులు మూసి వేస్తున్నట్లు తెలిపారు. సంప్రోక్షణ పూజల అనంతరం ఆదివారం ఉదయం ఏడు గంటల తరువాత భక్తులకు దర్శనం యధా విధిగా ఉంటుందని ఆలయ వేద పండితులు రవిశంకర్ అవధాని తెలిపారు. ఆలయ ఈఓ చంద్రశేఖర్ రెడ్డి,ఆలయ అర్చకులు,సిబ్బంది,వేద పండితులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** మండలంలోని యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం నందవరం చౌడేశ్వరి దేవి దేవస్థానాలను పాక్షిక చంద్రగ్రహణం కారణంగా మూసివేశారు. ఆదివారం ఉదయం 7 గంటలకు ఆలయ శుద్ధి అనంతరం దర్శనాలకు అనుమతిస్తామని ఆలయ అధికారులు తెలిపారు.



మహానంది ఆలయ తలుపులు మూసిస్తున్న దృశ్యం



జ్యువెల్స్ షో రూమ్ ను ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, తదితరులు

పిఎంజె జ్యువెల్స్ షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి- నంద్యాల కలెక్టరేట్

దక్షిణ భారతదేశమంతటా ఎంతగానో ఇష్టపడే ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్ పీఎంజే జ్యువెల్స్ ఆధ్వర్యంలో శనివారం నంద్యాలలో తమ నూతన స్టోర్ను ప్రారంభించింది. కాలాతీతమైన సౌందర్యానికి, నిష్కళంకమైన హస్తకళకు పర్యాయపదంగా పేరుగాంచిన పిఎమ్జె జ్యువెల్స్ తమ విశ్వసనీయ వినియోగదారుల సమక్షంలో నంద్యాల వేదికగా నూతన షోరూమ్ను ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్యే ఇసాక్ బాషా, జువెల్ల్ అసోసియేషన్ నాయకులు విజయ్కుమార్, నంద్యాల మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా తదితరులు హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి నూతన జ్యువెల్ షోరూమ్ను ప్రారంభించారు. ఈ స్టోర్ వేదికగా అక్టోబరు 28 నుండి అక్టోబర్ 31వ వరకు ప్రత్యేకంగా రూపొందించిన విస్తృత శ్రేణి వివాహ ఆభరణాల ప్రదర్శను ఏర్పాటు చేసినట్లు పీఎంజే బిజినెస్ హెడ్ రామ్ రెడ్డి తెలిపారు. పీఎంజే సేవలను మరింత విస్తృత పరచడానికి ఈ నూతన స్టోర్ను దక్షిణ భారత్లో పీఎంజే ఆధ్వర్యంలోని 31వ స్టోర్గా ప్రారంభించారు. ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో పిఎంజె జ్యువెల్స్ తమ సేవలు ప్రారంభించడం ఈ ప్రాంతానికి పెరుగుతున్న ప్రాముఖ్యతకు నిదర్శనం అన్నారు. పీఎంజే జ్యువెల్స్ షోరూమ్ నంద్యాల ప్రాంతానికి మేలు చేస్తుందని నమ్ముతున్నానని పేర్కొన్నారు.



షో రూమ్లో ప్రదర్శించిన ఆభరణాలు

బాల అకాడమీ విద్యార్థులు పొలాల సందర్శన

ప్రజాశక్తి - నంద్యాల

బాల అకాడమీ పాఠశాలలో ఆకుపచ్చ రంగు ఆక్టివిటీలో భాగంగా విద్యార్థులు పంట పొలాలను సందర్శించడానికి శనివారం సూర్యనందికి వెళ్లారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ ఆకుపచ్చ రంగు శ్రేయస్సును, సంతానోత్పత్తిని, వైద్యశక్తిని ఇనుమడింప చేసే అద్భుత శక్తులను ప్రసాదిస్తుందన్నారు. విద్యార్థుల ప్రతిభ పాటవాలను ప్రస్ఫుటంగా అభివృద్ధి పరచుకునేలా వారి శక్తి సామర్థ్యాలను వెలికి తీయడమే లక్ష్యంగా ప్రకృతి- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వచ్చిన పాడిపంటలను చూపించడం జరిగిందన్నారు. ఒద్దిరిని ఆనందించారని తెలియజేశారు.



పంట పొలాల్లో సందర్శిస్తున్న బాల అకాడమీ విద్యార్థులు

మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - డోన్

మున్సిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం, మండల అధ్యక్షులు పి.రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ.కుల్లాయప్ప అధ్యక్షతన కార్మికులు ధర్నా చేపట్టారు. అనంతరం కమిషనర్ వెంకటరామిరెడ్డికి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చిన హామీలను వివిధ సందర్భాల్లో దసరా కానుక పేరుతోనైనా అమలు చేస్తారని, ఔట్సోర్సింగ్ కార్మికుల పర్మినెంట్ చేస్తారని, లేదా సమాన పనికి సమాన వేతనం అయినా ప్రకటిస్తారని ఎదురు చూసిన కార్మికులకు నిరాశే మిగిలిందన్నారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఉద్యమ కార్యాచరణ ప్రకటించిందని అందులో భాగంగా నవంబర్ 19, 20వ తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల వద్ద వంటా-వార్పు కార్యక్రమాలు, డిసెంబర్ 7, 8, 9వ తేదీలలో విజయవాడలో సామూహిక దీక్షలకు పిలుపునిచ్చినట్లు చెప్పారు. అప్పటికీ ఈ ప్రభుత్వం కళ్లు తెరవకుంటే అక్టోబర్ రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెపై రాష్ట్ర కమిటీ నిర్ణయం ప్రకటిస్తుందని తెలిపారు. రాష్ట్ర కమిటీ ఇచ్చే పిలుపులను జయప్రదం చేస్తా ఈ మొండి ప్రభుత్వంపై [illegible] తెల్లబోవడానికి సిద్ధం కావాలని కార్మికులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గోవిందు, దేవదానం, ఏసు, ఆవులయ్య, నాగరాజు, రామాంజి, వెంకటలక్ష్మమ్మ, అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. నందికొట్కూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి నాయకులు భాస్కర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు, మున్సిపల్ కార్మికులు మాట్లాడుతూ ఆప్కాస్ను రద్దు చేసి పర్మినెంట్ చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, రిటైర్మెంట్ అయిన కార్మికులలో ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు, పారిశుధ్య కార్మికులు నాగేశ్వరరావు, నాగన్న, సర్వర్ ఖాన్, విజయ్, రామకృష్ణ, వెంకటరమణ, మారెన్న, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు



నందికొట్కూరులో నిరసన తెలుపుతున్న కార్మికులు



మాట్లాడుతున్న ఆత్మకూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ ఆసియా

అభివృద్ధికి కలిసి పని చేద్దాం : చైర్మన్

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి అందరం కలిసి పని చేద్దామని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా అన్నారు. శనివారం ఆత్మకూర్ మున్సిపాలిటీ సాధారణ సమావేశం చైర్మన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా ఐదు అజెండాలపై సభ్యులు చర్చించి ఏకగ్రీవంగా వాటిని ఆమోదించారు. మున్సిపాలిటీ పరిధిలో అవుట్సోర్సింగ్ కింద పని చేస్తూ మృతి చెందిన ముగ్గురికి ఎక్స్గ్రేషియా మున్సిపాలిటీ సాధారణ నిధులలో చెల్లించేందుకు సభ్యులు ఆమోదించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆత్మకూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి కౌన్సిలర్లు కలిసికట్టుగా పని చేసి మంచి పేరు తెద్దామని అన్నారు. కౌన్సిలర్లు తమ వార్డులోని సమస్యలను రాతపూర్వకంగా అధికారులకు అందించాలని సూచించారు. సమావేశంలో కమిషనర్ శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ రాజగోపాల్, కో ఆప్షన్ సభ్యుడు ఎంఎ రషీద్, కౌన్సిలర్లు విజయ్ చౌదరి, మారుబోతుల విజయ్, రంగస్వామి, ప్రకాష్, సుల్తాన్, బోయపార్వతమ్మ, లక్ష్మమ్మ, పాణ్యం పార్వతి, యూనిస్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలు ఆర్థికంగా బలోపేతంకావాలి

ప్రజాశక్తి - అవుకు

మండలంలోని పొదుపు మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని ఎన్.ఆర్.ఎల్.ఎమ్ సభ్యులు అన్నారు. శనివారం అవుకు మండలంలోని అన్నవరం నిచ్చెన మెట్ల, మెట్టుపల్లె కునుకుంట్ల రామవరం అవుకు గ్రామాల్లోని పొదుపు సంఘాల మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. బ్యాంకుల ద్వారా తీసుకుంటున్నా రుణాలతో ఏ విధంగా ఆర్థికంగా బలపడుతున్నారన్న విషయాలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వైయస్సార్ సున్నా వడ్డీ పథకానికి సంబంధించిన విషయాలను పొదుపు సంఘాల మహిళలకు వివరించారు. అనంతరం పొదుపు భవన్లో ఏపీఎం గోపాల్ సిబ్బందితో కలిసి పువ్వు సంఘాల గురించి చర్చించారు. నేషనల్ రూరల్ లైవ్లి హుడ్ మిషన్ టీం సభ్యులు పాల్గొన్నారు.



పొదుపు మహిళతో మాట్లాడుతున్న అధికారులు

ఆరోగ్య శ్రీ యాప్ తప్పనిసరి : ఎంపిడిఓ

ప్రజాశక్తి - కొత్తపల్లి

వైఎస్సార్ ఆరోగ్య శ్రీ హెల్త్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ యాప్ తప్పనిసరిగా ఇన్స్టాల్ చేయించాలని ఎంపిడిఓ మేరి సూచించారు. శనివారం మండలంలోని దుద్యాల, ఎర్రమఠం, ముసలిమడుగు, గోకవరం గ్రామాల సచివాలయాలను ఆమె సందర్శించారు. ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ గురించి సమీకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామ వాలంటీర్ వారికి కేటాయించిన కుటుంబాలలో ఆరోగ్య శ్రీ కార్డు కలిగిన వారికి ఆండ్రాయిడ్ ఫోన్లో యాప్ డౌన్లోడు చేసి అందులో వారి ఆధార్ కార్డుతో లాగిన్ చేయించాలని సూచించారు. ఈ యాప్ మొబైల్లో ఉండడం వల్ల కుటుంబ సభ్యులు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ.5 లక్షల వరకు వైద్యం చేయించుకోవచ్చన్నారు.

వాల్మీకి రచనలను ఆకళింపు చేసుకోవాలి



పాణ్యంలో..

5వ పేజీ తరువాయి...

వాల్మీకి సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు బుగ్గాన పల్లి రాముడు, బ్రహ్మానాయుడు, కృష్ణమూర్తి ,వెంకటేశ్వర్లు, హరి, మనోహర్, కేశాలు, మల్లికార్జున, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు. **డోన్ :** రామాయణంను ప్రతి ఒక్కరూ చదవాలని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతమ్మ, సీనియర్ ఉపాధ్యాయులు ఎం.వెంకటసుబ్బా రెడ్డి, తెలుగు ఉపాధ్యాయురాలు లీలావతమ్మలు పేర్కొన్నారు. డోన్ పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయు రాలు పద్మావతమ్మ, సీనియర్ ఉపాధ్యాయులు ఎం.వెంకటసుబ్బారెడ్డి, తెలుగు ఉపాధ్యాయు రాలు లీలావతమ్మలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి,శివప్రసాద్, వెంకటరమణ, వెంకట లక్ష్మీ,లక్ష్మయ్య, రవిశేఖర్, అనంత శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** మండలంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలుకూరు గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహాని ఊరేగింపు నిర్వహించారు. పట్టణంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి బషీర్ అహ్మద్ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **ప్యాపిలి :** వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు శనివారం ప్యాపిలిలోని టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి కార్యాలయంలో వాల్మీకి చిత్రపటానికి నాయకులు గౌతమ్ కుమార్ రెడ్డి, రాఘవేంద్ర, వెంకటేశ్వర్ రెడ్డి, చిన్న సుంకయ్య, సుదర్శన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దాదాపు 70 మంది వాల్మీకి సోదరులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో వాల్మీకి గొప్ప కవిగా, ఋషులలో ఒకరిగా గౌరవించబడ్డారని తెలిపారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మల్లికార్జున, పోదొడ్డి నారాయణ, బ్యాంక్ శీను, పుల్లయ్య, పూజారి శివ కిషోర్, రాజు, గోరంట్ల తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** పట్టణంలోని వాల్మీకి నగర్ ఆంజనేయస్వామి దేవాలయంలో వాల్మీకి సంఘం నాయకులు బోయ శేఖర్ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, కమిషనర్ పి.కిషోర్, ఎమ్మార్వో రాజశేఖర్ బాబు, కౌన్సిలర్ లాలూ ప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొల్లెద్దుల రామకృష్ణ, లాయర్ వెంకటేశ్వర్లు, ఆర్టీసీ బాబు, కిరణ్ కుమార్ రెడ్డి, నరసింహ, వెంకటేశ్వర్లు, బొట్ల స్వాములు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** కొత్తపల్లి మండలంలోని పలు గ్రామాలలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాల్మీకి సంఘం నాయకులు వెంకట రాముడు, లాయర్ గౌరీశ్వర నాయుడు, రమణ, శ్రీరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. **వాల్మీకి విగ్రహం ఆవిష్కరణ .. ఆత్మకూర్ :** వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా స్థానిక వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వెంగళరెడ్డి నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి విగ్రహాన్ని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, ఆత్మకూర్ మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ ఆసియాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులను వాల్మీకి సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలస్వామి, ఆత్మకూరు మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్, కౌన్సిలర్లు బోయ పార్వతి, బోయ లక్ష్మమ్మ, విజయ్ చౌదరి, రంగస్వామి, మారుబోతుల విజయ్. సుల్తాన్. వైసిపి పట్టణ అధ్యక్షులు సయ్యద్ మీ. నాయకులు పువ్వాడ భాస్కర్, బోయ రాముడు తదితరులు పాల్గొన్నారు.




వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొని పులికొండన్న



ఆత్మకూర్ : విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శిల్పా, చైర్మన్ డాక్టర్ ఆసియా



హామా బ్రహ్మనందరెడ్డిని సన్మానిస్తున్న వాల్మీకి సంఘ నాయకులు



ప్యాపిలి : వాల్మీకి సోదరులను సన్మానించిన గౌతమ్ కుమార్ రెడ్డి



కవచ కుండలాలు,కిరీటం అందచేస్తున్న ఎమ్మెల్యే

అహోబిలేసునికి కిరీటం వితరణ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ ఆహోబిలం స్వయంభు నరసింహ స్వామిని స్థానిక ఎమ్మెల్యే గంగుల నాని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గంగుల కుటుంబానికి ఆప్తులు, సన్నిహితులు అయిన బెంగుళూరు వాస్తవ్యులు దిలీప్ కుమార్,రాజ్ కుమార్ తదితరులు లక్ష్మి నరసింహ స్వామి వారికి రూ.70 లక్షల విలువ గల బంగారు పూత (గోల్డ్ ప్లేటెడ్) పూసిన కవచ కుండలాలు,కిరీటాన్ని ఎమ్మెల్యే గంగుల నాని చేతుల మీదు గా స్వామి వారికి సమర్పించారు. ఆయన వెంట పట్టణ వైకాపా కన్వీనర్ గోపవరం నరసింహారెడ్డి, మండల ఉపాధ్యక్షులు నాసారి ప్రసాద్ ఉన్నారు.

పశు వైద్య సిబ్బందితో ఎడి సమీక్ష


ప్రజాశక్తి - సంజామల

మండల కేంద్రంలోని పశు వైద్య కేంద్రంలో ఏడి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో పశు వైద్య సిబ్బందితో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడి మాట్లాడుతూ మెరుగైన వైద్యము అందించాలని, 1962 పై అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో డాక్టర్ రమేష్ బాబు, శివానంద, బాలకృష్ణ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కొలిమిగుండ్ల మండల యూటీఎఫ్ అధ్యక్షుడు సుంకన్న డిమాండ్ చేశారు. శనివారం మండలంలో యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు జాకీర్, సత్య ప్రకాష్ మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా పిఎఫ్ లోన్లు, ఏపిజిఎల్ఐ లోన్లు మంజూరు చెయ్యలేదని పేర్కొన్నారు. పిఆర్సి కమిటీ తన పనిని ప్రారంభించాలని, ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేసారు. నూతన విద్యా విధానాన్ని రద్దు చెయ్యాలని,ప్రాథమిక విద్యా వ్యవస్థను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



సభ్యతం అందజేస్తున్న యూటీఎఫ్ అధ్యక్షుడు సుంకన్న

సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శం

ప్రజాశక్తి - చాగలమర్రి

సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని జ్ఞానాపురం,శెట్టివీడు గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగులకు సర్పంచ్ లక్ష్మిదేవి, ఎంపీపీ వీరభద్రుడు,జడ్పీటీసి లక్ష్మిదేవి, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, వైసీపీ నాయకురాలు రాధికలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు దస్తగిరి, ఎంపీడీవో మహబూబ్ దౌలా,డిటి విజయ్ కుమార్, ఎంఈఓ అనురాధ, ఏఈలు షాజహాను, షఫివుల్లా, కొండారెడ్డి,ఏఓ రంగనేతాజి, ఈఓఆర్డి సుదర్శన్ రావు,ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీలమ్మ,వెలుగు ఏపీఎం నాగమ్మ,పంచాయితీ కార్యదర్శి స్వప్న,ఏపిఓ నిర్మల,వైసీపీ నాయకులు జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్రెడ్డి,నీటి సంఘం అధ్యక్షుడు శేషురమేష్, పుల్లన్న, చంటి,టిఎన్ మహబూబ్ బాష, చిన్నభికారి, ఓబులేసు, బాలదస్తగిరి,మధుసూదన్రెడ్డి,మదార్సాబ్,జమాల్,సర్పంచ్ బంగారు షరీఫ్,మనోహర్ రెడ్డి,లక్ష్మిరెడ్డి, మల్లారెడ్డి,సాల్మన్, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని యాగంటిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు వివిధ క్రీడలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఎం పద్మావతి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యారాలు మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థినిలు నందిని, తేజశ్రీ హాకీ క్రీడ అండర్ 17 విభాగములో, అండర్ 14 విభాగంలో 8వ తరగతి విద్యార్థిని దొనపాటి హర్షిత, బేస్బాల్ క్రీడలో అండర్ 14 విభాగంలో 9వ తరగతి విద్యార్థిని శృతి కీర్తన, సాఫ్ట్బాల్ అండర్ 14 విభాగంలో శివ తేజశ్రీ, కబడ్డీ అండర్ 14 విభాగములో 9వ తరగతికి చెందిన రాజేశ్వరి ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు కృషిచేసిన ఫిజికల్ డైరెక్టర్ దత్తయ్య గారి హరికృష్ణను, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిలను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.




రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

టిడిపి అధికారంలోకి వస్తేనే అభివృద్ధి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనిఆ పార్టీ సీనియర్ నాయకుడు చిట్లం బొట్ల భరద్వాజ శర్మ, మహిళా కన్వీనర్ గంగాదేవి అన్నారు. శనివారం మండలంలోని బి.కోడూరు గ్రామంలో జరిగిన మహిళా శక్తి కార్యక్రమంలో వారు మాట్లాడారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఉద్యోగాలు లేవని, ఉన్న ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మహిళలకు రక్షణ లేదన్నారు. ఎలాంటి నేరం చేయని చంద్రబాబు నాయుడిని జైల్లో పెట్టారన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చలమయ్య, మల్లేశ్వర్ రెడ్డి, తాటికొండ బుగ్గ రాముడు, వెంగలరెడ్డిపేట శ్రీనివాసులు, మహిళా నాయకురాలు లక్ష్మీదేవి, అరుణమ్మ, మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహిళా శక్తి కన్వీనర్ గంగాదేవి

రామకృష్ణ కళాశాలలో బిజినెస్ ప్లాన్ చాంపియన్షిప్

ప్రజాశక్తి - నంద్యాల

స్థానిక శ్రీరామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల నందు మేక్ఇంటర్న్ బిజినెస్-ప్లాన్ ఛాంపియన్షిప్ ప్రారంభోత్సవం శనివారం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి.రామకృష్ణరెడ్డి, కళాశాల డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి, విశిష్ట అతిథిగా గణేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఏం కావాలో తెలిసినప్పుడే గమ్యాలను చేరుకోగలమన్నారు. ఉద్యోగం తీసుకునే వాళ్లుగా కాకుండా ఇచ్చేవాళ్ళంలా కావాలని ప్రోత్సహించారు. కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో సాంకేతిక విజ్ఞానం అనేది ప్రతి ఒక్కరికీ అవసరమని , సాంకేతిక విజ్ఞానం లేకపోతే మనిషి మనుగడ కష్టం అని పేర్కొన్నారు. అదేవిధంగా 2- టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్పి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రామకృష్ణ విద్యా సంస్థ విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గణేష్

సమస్యలు సృష్టిస్తే చర్యలు : ఎస్ఐ



మాట్లాడుతున్న ఎస్ఐ

ప్రజాశక్తి - కొత్తపల్లి

ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో సమస్యలు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్ఐ హుస్సేన్ బాషా హెచ్చరించారు. శనివారం స్థానిక పోలీసు స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు ప్రశాంతతకు ప్రతిరూపాలన్నారు. అలాంటి గ్రామాల్లో ఎవరూ ఘర్షణలకు, అల్లర్లకు, గొడవలకు పోకుండా కలిసిమెలిసి జీవించాలన్నారు. తెలంగాణ ఎన్నికల సందర్భంగా రౌడీషీట్ ఉన్న వారిని పిలిపించి, అసాంఘీక చర్యలకు పాల్పడకుండా ఉండేందుకు బైండోవర్ కేసులు నమోదు చేశామని చెప్పారు.

ఘనంగా ఉరుసు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

స్థానిక విజయపురి వీధిలో కొలువైన హజరత్ నాయబ్ రసూల్ స్వామి ఉరుసు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గంధం, శనివారం ఉరుసు కార్యక్రమాలు జరిగాయి. జెండాను అలంకరం చి భాజా భజంత్రుల నడుమ ఊరేగింపు నిర్వహించారు. దర్గా కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్ కుటుంబ సభ్యులతో పాల్గొని స్వామికి ఫాతిహాలు సమర్పించారు. ఈ సంవత్సరం వర్షాలు నిండుగా కురవాలని అందరూ సుఖశాంతులతో ఆరోగ్యవంతులుగా ఉండాలని స్వామికి కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఉరుసు నిర్వాహక పెద్దలు ఫారూఖ్, మహబూబ్ బాషా, వాహిద, హమీద, ఆశ, గఫార్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - మహానంది

మండలంలోని బోయలకుంట్ల సమీపంలోని అవధూత కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. భాను రూరల్ అండ్ అర్బన్ రిసెర్చ్ డెవలప్ మెంట్ సొసైటీ వ్యవస్థాపకుడు లయన్ ధనాల రవికాంత్ బాబు ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేయడం సంతోషంగా ఉందని, తమ వంతుగా ఆర్థిక సహాయం చేసిన దాతలు దేవరగుట్టు మాబు బాష, మారుడిపూడి సత్తిబాబు, జంగం భారతిలకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ధనాల శ్వేత, ధనాల సుమ, అఖిల్, హేమంత్, షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న దాతలు

ప్రతి రక్తపు బిందువు ప్రాణం పోసే అమృత బిందువు : ఎస్పి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రక్తదానం చేసి నిండు ప్రాణాలను కాపాడాలని జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల లో భాగంగా శనివారం నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ నంద్యాల వారి సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 220 మందికి పైగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిని జిల్లా ఎస్పీ స్వయంగా అభినందించి సమాజసేవకు గుర్తుగా వారికి సర్టిఫికెట్లు అందజేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన రక్తాన్ని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి ఉచితంగా రక్తం అందించడం జరుగుతుందన్నారు. దేశంలో రక్తపు నిల్వల కొరత ఉందని, మనం దానం చేసే ప్రతి ఒక్క రక్తపు బిందువు మరొకరికి ప్రాణం పోసే అమృత బింధువు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వెంకట రాముడు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, ఎఆర్ డిఎస్పి రంగముని, నంద్యాల సబ్ డివిజన్ సిఐలు, ఎస్లు, ఆర్మ్డ్ రిజర్వ్ ఆర్ఐలు, ఇండియన్ రెడ్ క్రాస్ నంద్యాల చైర్మన్ దస్తగిరి, వైస్ చైర్మన్ మారుతి కుమార్, జిల్లా కమిటి సభ్యులు ఉస్మాన్ బాషా, హెచ్డిఎఫ్సి బ్యాంక్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడంలో కృషి చేసిన వారందరినీ జిల్లా ఎస్పీ అభినందించారు. పాణ్యం: ఆర్జిఎం కళాశాల 52 మంది విద్యార్థులు రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పి రక్తదాతలకు సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. పోలీస్ అధికారులు, ఎన్.యస్.యస్. కో ఆర్డినేటర్ లు పాల్గొన్నారు.



సర్టిఫికెట్ లు అందజేసిన జిల్లా ఎస్పీ కె రఘువీర్ రెడ్డి



నందికొట్కూరులో..

రక్తదానం ప్రాణదానంతో సమానం : డిఎస్పి

నందికొట్కూరు : ఆరోగ్యంగా ఉన్న ప్రతి వ్యక్తి రక్తదానం చేయవచ్చని, రక్తదానం ప్రాణదానంతో సమానమని డిఎస్పి శ్రీనివాసులు తెలిపారు. శనివారం నందికొట్కూరు పట్టణంలో ఆర్ఎంపిల ఆధ్వర్యంలో పోలీసుల సహకారంతో రెడ్క్రాస్ సొసైటీ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. రూరల్ సిఐ విజయ భాస్కర్, అర్బన్ సిఐ ప్రకాష్ కుమార్లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి డిఎస్పి హాజరై రక్తదానం చేసిన వారిని అభినందించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ముత్తు జావలి, వంశీ, జనసేన నాయకులు నల్లమల్ల రవికుమార్, మద్దిలేటి, సిపిఐఎంఎల్ లిబరేషన్ రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్ అన్నారు. శనివారం ఏడవ సచివాలయం పరిధిలోని 11, 12వ వార్డులోని టిడ్కో లబ్ధిదారులకు నియామక పత్రాలు అందజేశారు. టిడ్కో గృహాల సముదాయం వద్ద లబ్ధిదారులకు వైస్ చైర్మన్ నాయబ్ రసూల్ చేతుల మీదుగా రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. ఇప్పటివరకు దశలవారీగా 220 మంది రిజిస్ట్రేషన్ పత్రాలను అందించమన్నారు. ఏ ప్రభుత్వం చేయని గొప్ప కార్యక్రమాన్ని మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేయడం జరిగిందన్నారు. ఒక్క రూపాయి రిజిస్ట్రేషన్తో లబ్ధిదారులకు సుమారు 7 లక్షల రూపాయలు విలువ గల ఇంటిని అందజేయడం జరిగిందన్నారు. మన ముఖ్యమంత్రి వైయస్ జగన్ కు, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు గంగుల నానికి అభినందనలు తెలుపుకుంటున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో గంగుల నాని ని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆదాస్, టిపిఓ పవన్, కుళ్లాయప్ప, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



టిడ్కో రిజిస్ట్రేషన్ పత్రాలతో లబ్ధిదారులు